


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 101 | శనివారం 11 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


## శ్రీనగర్ మసీదులో భారీ అగ్నిప్రమాదం





# కేబినేట్ ఎజెండా ముందే లీక్

**కీలక అంశాలు సైతం ముందే వెల్లడి** 2లో

**గతంలో ఇలా జరిగితే ఎన్టీఆర్ కేబినేట్ రద్దు చేశారు**

**సమాచారం లీక్ అయితే అందుకు మంత్రులదే బాధ్యత**

**కేబినేట్ భేటీలో సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్**

**జలధార తదితర పథకాలపై ప్రచారం కల్పించాలని ఆదేశం**

సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం దాదాపు 3 గంటలకు పైగా సాగింది. ఈ సమావేశంలో.. అమరావతికి ఆమోదంపై కేంద్రానికి, ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు.. కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్.. అయితే, ఎజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత.. మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన సీఎం చంద్రబాబు.. కీలక సమాచారం లీక్ అవుతున్న అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ అజెండాతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు ముందుగానే బయటకు ఎలా వస్తున్నాయంటూ మంత్రులను ప్రశ్నించారు.

# ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు



**జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు**

**జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం** 2లో

**ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం**

## రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదంల



**క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో మూడు సంస్థల ఏర్పాటు**

**విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు**

**విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపు**

**సత్యసాయి జిల్లాలో సెమికండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాలు**

**కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి** 2లో

# యూపీలో పడవ బోల్తా....

2లో

**10 మంది మృతి...**

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**



ఉత్తరప్రదేశ్‌లోని మధుర జిల్లాలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. బృందావన్‌లోని కేశీఘాట్ వద్ద యమునా నదిలో యాత్రికులతో వెళుతున్న పడవ బోల్తా పడటంతో 10 మంది మృతి చెందారు. మరో 14 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే,

# కడప జిల్లాలో విద్యార్థిని హత్య

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి సవిత** 2లో

**నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరిక**



## రాయలసీమ ప్రాజెక్టులను చంపేసిన వైకాపా

2లో



**ఇప్పుడేమో మొసలి కన్నీరా**

**ఎవరి హయాంలో ఎంత ఖర్చు చేశారో చర్చకు సిద్ధమా?**

**మంత్రి పయ్యావుల కేశవ్ సవాల్**

# రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

2లో

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు.



## బెంగళూరులో మంత్రి నారా లోకేశ్‌కు ఘన స్వాగతం...



ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు బెంగళూరులో ఘన స్వాగతం లభించింది. శుక్రవారం ఆయన బెంగళూరు విమానాశ్రయానికి చేరుకోగా, బెంగళూరు టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. బెంగళూరు సర్జాపూర్‌లోని గ్రీన్‌వుడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగే ఐబీడీపీ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు లోకేశ్ ఈ పర్యటన చేపట్టారు. ఈ పర్యటనకు ముందు రోజంతా మంత్రి లోకేశ్ అధికారిక కార్యక్రమాలతో తీరిక లేకుండా గడిపారు. అమరావతిలో జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం, రామాయపట్నం పోర్టు అభివృద్ధిపై చర్చించేందుకు ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలోనూ పాలుపంచుకున్నారు. ఈ సమావేశాలు ముగిసిన తర్వాత గన్నవరం విమానాశ్రయం నుంచి ఆయన బెంగళూరుకు బయల్దేరి వెళ్లారు.



2లో

# సీడబ్ల్యూసీలో పార్లమెంటు వ్యూహాలపై అగ్ర నేతల చర్చ

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (జఔజ వీవవ్ఆఅస్త్ర) సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఈ సమావేశంలో సమాలోచనలు చేసింది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు.

# ట్రెండ్ ను ఫాలో కావొద్దు... సవాళ్లను స్వీకరించండి

యువత సవాళ్లను స్వీకరించి ముందుకు సాగాలని, ట్రెండ్‌ను అనుసరించకుండా నిర్దిష్ట లక్ష్యంపై దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. బెంగళూరులోని సర్జాపూర్‌లో ఉన్న గ్రీన్‌వుడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఐబీడీపీ (గ్రేడ్-12) 2026 గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. షార్ట్‌కట్‌లతో నిండిన ప్రస్తుత ప్రపంచంలో నైతికతే గొప్ప బలమని లోకేశ్ అన్నారు. "కేవలం ఏం నేర్చుకున్నారన్నది కాకుండా, ఎలా ఆలోచిస్తున్నారనేదే అత్యంత ముఖ్యం. ఎవరూ చూడనప్పుడు మనం ఎలా ప్రవర్తిస్తామో అదే మన నిజమైన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది" అని విద్యార్థులకు హితవు పలికారు. లక్ష్య సాధనలో పట్టుదలతో ఉండాలని, ఎదురయ్యే అడ్డంకులను అవకాశాలుగా మార్చుకోవాలని సూచించారు. ఈ పర్యటన సందర్భంగా మంత్రి లోకేశ్ కీలక ప్రకటన చేశారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ ఆధ్వర్యంలో ఈ పాఠశాల నడుస్తోందని, త్వరలోనే ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా విశాఖపట్నం అభివృద్ధిలో భాగస్వామ్యం కాబోతోందని వెల్లడించారు. గ్రీన్‌వుడ్ హై స్కూల్ అంతర్జాతీయ స్థాయిలో పౌరులను (గ్లోబల్ సిటిజన్స్) తయారు చేస్తుండటం గర్వకారణమని ఆయన ప్రశంసించారు. అంతకుముందు, పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేశ్ కు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్కూల్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఆర్ట్ గ్యాలరీ, తరగతి గదులను సందర్శించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన లోకేశ్, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి, వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.



# కడప జిల్లాలో విద్యార్థిని హత్య

కడప జిల్లాలో విద్యార్థిని హత్య కేసు ఉదంతం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఓ బాలికను ప్రేమోన్మాది అత్యంత పాశవికంగా గొంతు కోసి హతమార్చడం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై ఏపీ మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రేమపేరుతో బాలికను హత్య చేశాడని తెలుసుకుని ఆమె ఆవేదనకు గురయ్యారు. విద్యార్థిని హత్య అత్యంత బాధాకరమని మంత్రి అన్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన బాలిక హత్యకు గురికావడం మనసును కలిచివేస్తోందని చెప్పారు. బాలిక కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని.. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. ఇంకెవరూ మహిళల వైపు కన్నెత్తి చూడకుండా ఉండేలా శిక్షిస్తామని బాధిత కుటుంబానికి మంత్రి సవిత భరోసా కల్పించారు. నిందితుడు ఎంతటి వాడైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మహిళలు, బాలికల పట్ల ఉన్మాదుల్లా వ్యవహరిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. మహిళలపై సైకోల్లా ప్రవర్తిస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని ఆగ్రహించారు. కూటమిది మహిళా పక్షపాత ప్రభుత్వమని అన్నారు. యువత బాధ్యతతో మెలగాలని.. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవుపలికారు. మగ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలని మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. ఘటన కడప జిల్లా ఖాజీపేట మండలంలో ఈరోజు జరిగింది. ఆంజనేయకోట్టాలు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్, అదే మండలంలోని మరో గ్రామానికి చెందిన బాలికను ప్రేమపేరుతో వేధించాడు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడు. ఆమె నిరాకరించడంతో గొంతు కోసి మరీ దారుణంగా హతమార్చాడు. హత్య అనంతరం గంటల వ్యవధిలోనే నిందితుడు వెంకటేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనతో రెండు గ్రామాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# రాయలసీమ ప్రాజెక్టులను చంపేసిన వైకాపా

రాయలసీమ పేరును వైకాపా రాజకీయం కోసమే వాడుకుందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమలోని ప్రాజెక్టును చంపేసిన వైకాపా నాయకులు.. మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమన్నారు. వైకాపా హయాంలో ఆగిన ప్రాజెక్టును తామెలా ఆపగలమని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాటలను వైకాపా నేతలు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టును ఆపింది తామేనన్న బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మాటలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాయలసీమకు ఎవరి హయాంలో ఎంత ఖర్చు చేశారో చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. మరోవైపు జగన్ నైజం చూసి.. బొత్సకు భయంతో కూడిన బాధ వచ్చిందని మంత్రి పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. బొత్స అన్న మాటలు గుర్తు చేయడం అచ్చెన్నాయుడి తప్పా అని ప్రశ్నించారు. వైఎస్ మరణం, బాబాయ్ వివేకా హత్యలో అంతిమ లబ్దిదారు జగన్ కాదా అని వ్యాఖ్యానించారు.రాజకీయ అవసరాల కోసమే రాయలసీమను వైసీపీ వాడుకుంటుందని పయ్యావుల కేశవ్ విమర్శించారు. వైసీపీ హయాంలో రాయలసీమకు ఎంత ఖర్చు పెట్టారో ఆ పార్టీ నేతలు చెప్పాలన్నారు. రాయలసీమ మేలు కోసం వైసీపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాయలసీమపై పెట్టిన ఖర్చుపై చర్చకు సిద్ధమా? అంటూ ఆ పార్టీ నేతలకు ఆయన సవాల్ విసిరారు. రాయలసీమలో హార్టికల్చర్ హబ్ పెడతామని చెప్పాం.. తాము చేస్తామని స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్‌పై స్టే విధిస్తే.. వైసీపీ ఏం చేసిందని ప్రశ్నించారు. వివాదాలు సృష్టించేందుకే వైసీపీ-బీఆర్ఎస్ కుట్రలని మండిపడ్డారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే ఏం చేశారంటూ ఆ పార్టీ నేతలను ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ నిలదీశారు. వైసీపీ మొసలి కన్నీరును ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడి వ్యాఖ్యల్లో తప్పేముందని వైసీపీ నేతలను మంత్రి పయ్యావుల ప్రశ్నించారు. గతంలో బొత్స చెప్పిన మాటలనే మళ్లీ అచ్చెన్నాయుడు గుర్తు చేశారన్నారు. మీరు చెప్పిన మాటలనే గుర్తు చేస్తే.. ఉలుకెందుకు? అంటూ బొత్సను నిలదీశారు. జగన్ నైజం చూసి బొత్స సత్యనారాయణ బాధపడక ఏం చేస్తారు? అంటూ ఎద్దేవా చేశారు. భయంతో బొత్సకు బాధ కలిగిందేమో? అని వ్యంగ్యంగా అన్నారు. గుండెపోటు నుంచి గొడ్డలిపోటు వరకు.. తండ్రి మరణం నుంచి బాబాయ్ హత్య వరకు.. తల్లి విజయలక్ష్మి నుంచి చెల్లి షర్మిల ఆస్తి తగాదా వరకు.. జగన్ నైజమేంటో ప్రజలకు స్పష్టంగా తెలుసునని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# రైతు డిమాండ్ల సాధన సభకు రెండు.లక్షల మందితో సమరభేరి.

### సభకు ఎంపీ రఘునందన్ రావు. బిఆర్ఎస్, రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను ఆహ్వానం పలికిన రైతు ప్రజాసంఘాల జేపీసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు.

రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా. అన్నదాతల డిమాండ్ల సాధనకు రెండు లక్షల మందితో ఈనెల 28 న కరీంనగర్ లో రైతు మహాగర్జన సమరభేరి సమర భేరి సభను పార్టీల కతీతంగా నిర్వహిస్తున్నట్లు రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. శుక్రవారం హైదారాబాద్ లోని హిమాయత్ నగర్లో రాష్ట్ర ప్రజా సంఘాల నేతల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమరభేరి సభ విజయవంతం చేయడానికి ఏర్పాట్లపై వివిధ జిల్లాల బాద్యులతో సమీక్షించారుఅంతకు ముందు మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను హైదరాబాదు నగర నివాసంలో కలసి రైతుల డిమాండ్ల సాధనకు రెండు.లక్షల మందితో సమరభేరి సభకు రావాలని రామారావు ఆహ్వానించారు.. బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను రైతు మహా గర్జన సమరభేరి సభకు గర్జనకు రావాలని ఆహ్వానించిన పోలాడి.బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్. ప్రవీణ్ కుమార్ ను తెలంగాణ భవన్ లో . బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేంద్ర గౌడ్.బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి.యువజన విభాగం అధ్యక్షుడు గణేష్ లను బిజెపి కార్యాలయంలో ఆహ్వాన పత్రాలను ను అందజేసి సమరభేరి సభకు మద్దతు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించి గర్జన గోడ ప్రతులను ఎంపీ రఘునందన్ రావు. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ . వీరేంద్ర గౌడ్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ ఎదుట రైతు విభాగం నాయకులు రమేష్ . రాజేశ్వర్ రావు లు వేర్వేరుగా ఆవిష్కరించారు. పాలకులు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రూ ఋణ మాఫీ 30 శాతం మంది రైతులకే జరిగిందని మిగతా 70 శాతం మంది కి వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారుకౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్య వైఖరి విడనాడి వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రెండు సార్లు భరోసా నిధులను ఎగ్గొట్టిన సర్కార్ రైతు భరోసా నిధులను పంటల సాగు సమయంలోనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పాల ఉత్పత్తి దారులకు లీటరు కు 4 రూపాయలు ఇచ్చిన రాయితీ ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధుల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఓసి కార్పొరేషన్లకు పాలక మండల్లు ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.జాబ్ క్యాలెండర్ ప్రకటించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల మేరకు అన్ని రకాల పంటలకు 500 రూపాయల బోనస్ ఇవ్వకుండా కేవలం సన్న రకలకే పరిమితం చేయడం సరి కాదన్నారు. ఓ పరిశ్రమ యజమాని తయారు చేసిన వస్తువుకు ధర నిర్ణయిస్తున్నాడనిఅదే రైతు ఆరు గాలం కష్ట పడి పండించిన పంటలకు మాత్రం ధర నిర్ణయించుకునే హక్కు లేకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. రైతు భీమా వయోపరిమితిని 59 ఏళ్ల నుంచి 70 ఏళ్లకు పెంచాలని 50 ఏళు నిండిన ప్రతి రైతుకు నెలకు రూ ఆరు వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల న్యాయమైన డిమాండ్లను ఇతర సామాజిక వర్గాల సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడమే లక్ష్యంగాఈనెల 28 న ఓసి ఐకాస ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ లో రెండు లక్షల మందితో రాష్ట్ర స్థాయి రైతుల మహా గర్జన సమర భేరి సభను నిర్వహిస్తున్నట్లు పోలాడి రామారావు వెల్లడించారు. సమావేశంలో రైతు ప్రజా సంఘాల జాతీయ ఉపాధ్యక్షుడు సెవెళ్ల మహేందర్. రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి .ప్రధాన కార్యదర్శి శ్రీహరి రావు. నాయకులు మూగ జయశ్రీ . చిత్తరంజన్ రెడ్డి.సుధీంద్ర చౌదరి. రమేష్ .రాజేశ్వర్ రావు. స్వామి తదితరులు ఉన్నారు.

# స్విగ్గీ నుంచి వైదొలగిన సహ వ్యవస్థాపకుడు నందన్ రెడ్డి

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కంపెనీ సహ వ్యవస్థాపకుల్లో ఒకరైన నందన్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. శుక్రవారం నుంచి ఆయన రాజీనామా తక్షణమే అమల్లోకి వచ్చినట్లు కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో అధికారికంగా ప్రకటించింది. సొంతంగా మరో స్టార్టప్‌ను ప్రారంభించే లక్ష్యంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. స్విగ్గీ ప్రారంభ రోజుల్లో సీఈఓ శ్రీహర్ష మాజేటితో కలిసి కార్యకలాపాలు నెలకొల్పడంలో నందన్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. కంపెనీలో అనేక హోదాల్లో పనిచేసిన ఆయన, ఇటీవలి కాలంలో స్విగ్గీ ఏఐ ఆధారిత కన్సియర్జ్ సర్వీస్ 'క్రూ'కు నాయకత్వం వహిస్తున్నారు. ఆయన నిష్క్రమణతో ప్రస్తుతానికి ఈ బాధ్యతలను వైస్ ప్రెసిడెంట్ ఆకాశ్ భోటికా పర్యవేక్షించనున్నారు.

# సీడబ్ల్యూసీలో పార్లమెంటు వ్యూహాలపై అగ్ర నేతల చర్చ

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు.

**చర్చకు రానున్న ప్రధాన అంశాలు..** కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది. మహిళా రిజర్వేషన్ బిల్లు: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. నియోజకవర్గాల పునర్విభజన: 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. పశ్చిమాసియా సంక్షోభం: అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు.పార్లమెంటు వ్యూహం: కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు.

**రాజకీయ ప్రాధాన్యం** రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ జబెజ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది.

**ఎన్నికల ప్రయోజనాల కోసమే పార్లమెంట్ సమావేశాలు: మల్లికార్జున ఖర్గే** సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

# శ్రీనగర్ మసీదులో భారీ అగ్నిప్రమాదం

**శ్రీనగర్:** శ్రీనగర్‌లోని హైదర్‌పొరా ప్రాంతంలో ఉన్న జామియా అరేబియా అష్రాఫుల్ ఉలూమ్/దారుల్ ఉలూమ్ సెమినరీలో శుక్రవారంనాడు భారీ అగ్నిప్రమాదం జరిగింది. బిల్డింగ్ మూడో అంతస్తులో ప్రమాదం చోటుచేసుకుని పెద్దఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగారు. స్థానికులు కూడా అక్కడకు చేరుకుని మంటలు ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. కాగా, ఈ ప్రమాదంలో ఎవరూ మరణించినట్టు కానీ, గాయపడినట్టు కానీ వెంటనే సమాచారం లేదు. ప్రమాదానికి కారణాలు కూడా తెలియాల్సి ఉన్నాయి.

## నగర పంచాయితీ చైర్మన్ సి హెచ్ చలం రెడ్డి పుట్టినరోజు వేడుకలు.



**బేతంచెర్ల ఏప్రిల్ 10 ( నందిపత్రిక).** బేతంచెర్ల పట్టణంలో నందున్న వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి చైర్మన్ చలంరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. యువ నాయకుడు బుగ్గన అర్జున్ రెడ్డి చలం రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకల్లో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులుబుగ్గన చంద్రా రెడ్డి, ఖాజాహుసేన్, రామ చంద్రుడు, ఇబ్రహీం, పిఎ. ఖాజా, మురళీకృష్ణ వైసిపి యూత్ కార్యకర్తలు చలం రెడ్డికి కేకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# పులివెందులకు 'అవి గొడ్డలి' అని పేరు పెట్టండి: షర్మిల సెటైర్

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏపీ రాజధానికి 'మావిగన్' అని పేరు పెట్టాలన్న జగన్ ప్రతిపాదనను ఆమె తీవ్రంగా ఎగతాళి చేశారు దీనికి కౌంటర్‌గా, పులివెందుల నియోజకవర్గానికి 'అవి గొడ్డలి' అని పేరు మార్చాలంటూ సంచలన సెటైర్ వేశారు. ఈ వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో పెను దుమారం రేపాయి. జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' ఆలోచనను పూర్తిగా అపహాస్యం చేసిన షర్మిల, వైసీపీ సిద్ధాంతంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఎంతసేపు గన్నులు, గొడ్డళ్లేనా? నరకాలి, చంపాలి, నాశనం చేయాలనే ఆలోచిస్తారా?" అని ఆమె ప్రశ్నించారు. జగన్ పేరులో 'గన్' ఉందని, వైఎస్ అవినాశ్ రెడ్డి పేరులో 'వినాశనం' ఉందని, వారి ఆలోచనా విధానం కూడా హింస చుట్టూనే తిరుగుతుందని ఆమె ఆరోపించారు. వివేకా హత్య కేసును పరోక్షంగా ప్రస్తావిస్తూ, "అమరావతికి మీ పేరు మీద 'మావిగన్' అని పెడితే, పులివెందులకు అవినాష్ రెడ్డి పేరు మీద 'అవి గొడ్డలి' అని పెట్టాలి" అని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రాజధాని అమరావతి కోసం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని షర్మిల విమర్శించారు. అధికారంలోకి రాగానే ప్రజావేదికను కూల్చివేయడంతోనే పాలన మొదలుపెట్టారని గుర్తుచేశారు. "ఇప్పుడు అమరావతి వద్దు, మావిగన్ పెడతారట. ఈ ఐడియా అంత అద్భుతంగా ఉంటే, ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయలేదు?"

# కేబినేట్ ఎజెండా ముందే లీక్

ఇకపై క్యాబినెట్ సమావేశానికి ముందే ఎజెండా లీకైతే సంబంధిత మంత్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టంగా హెచ్చరించారు. గతంలో ఇలాంటి లీకుల కారణంగా ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదని చెప్పారు. ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు. పేపర్ లీక్ కేసులో ఆ రోజు బాలయోగి రాజీనామా చేశారని చెప్పారు. ఇప్పుడు సాంకేతికతతో ఎవరి నుంచి లీక్ అయిందో తేలికగా కనుక్కోవచ్చని స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా సీఎం మంత్రులకు పలు సూచనలు చేశారు. 'జలధార' పథకం గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పాస్‌బుక్స్ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు, సంబంధిత మంత్రులు నెలకు కనీసం నాలుగు సార్లు ప్రాంతాల వారీగా పర్యటించాలని ఆదేశించారు. 'సూర్య ఘర్' పథకంపై మరింత దృష్టి పెట్టాలని, వచ్చే ఏడాదితో ముగియనున్న లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని మంత్రులకు నిర్దేశిరచారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. ఇక, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఏపీ కేబినెట్‌లో లీకుల అంశంపై సీఎం చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేయడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలుపై స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. కేబినెట్ సమావేశం ప్రారంభమైనా అజెండా మాత్రం మంత్రులకు రాలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అజెండా ముందే వస్తే స్టడీ చేసుకుని కేబినెట్‌కు వచ్చే వీలు ఉండేదన్నారు. దీంతో వివిధ శాఖల కార్యదర్శుల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవస్థలు రాను రాను మరింత ఉపయోగపడాల్సింది పోయి క్లిష్టంగా మారుతున్నాయంటూ అధికారుల తీరను ముఖ్యమంత్రి తప్పుబట్టారు. కార్యదర్శులు గతంలో స్జబెక్టుల్లో భాగస్వాములవుతూ చర్చల్లో ఏ సందేహం వచ్చినా పూర్తిగా నివృత్తి చేసేందుకు చొరవ చూపేవారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇప్పుడా పరిస్థితి లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. డీమ్డ్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఎక్కువ ప్రమోట్ చేయాలని సీఎం ఆదేశించారు. 10 ఎకరాలు తక్కువ కాకుండా నిబంధనలు పెట్టి నాణ్యత పెంచుతూ ఎక్కువ సంఖ్యలో డీమ్డ్ యూనివర్సిటీలను అందుబాటు లోకి తీసుకురావాలన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో తక్కువ డీమ్డ్ యూనివర్సిటీలు ఉన్నాయని సీఎం తెలిపారు. జలధార, సూర్యఘర్, పీఎం కుసుమ్, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను మంత్రులు ఓనర్ షిప్ తీసుకోవాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ప్రతి మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి నాలుగు కార్యక్రమాల్లో అయినా పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ఎమ్మెల్యేలూ ఇదే అనుసరించాలన్నారు. జలధారకు ఉపాధి హామీ నిధులు అనుసంధానం అయ్యేలా పనులు చేపట్టాలని సీఎం నిర్దేశిరచారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ కింద వీలైనన్ని ఎక్కువ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ ఉండాలన్నారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల నివారణకు కృషి చేసేలా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

# రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో దాదాపు 3 గంటలకు పైగా కేబినెట్ భేటీ కొనసాగగా.. ముఖ్యంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి మంత్రి మండలి ధన్యవాదాలు తెలియజేసింది. ఈ సమావేశంలో 16వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించిన పలు పెట్టుబడి ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడనున్నాయి. అదేవిధంగా, క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో భాగంగా మూడు సంస్థల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా భావిస్తున్నారు. ఇక జోనల్ వ్యవస్థకు సంబంధించి కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. రాష్ట్ర పరిపాలనలో సమతుల్యత కోసం తీసుకునే చర్యలపై అధికారులు వివరాలు సమర్పించారు. పలు పరిశ్రమలు, సంస్థలకు భూ కేటాయింపుల విషయంలో కూడా కేబినెట్ అనుమతులు ఇచ్చింది. మొత్తం 60కి పైగా ఎజెండా అంశాలను పరిశీలించిన కేబినెట్, వాటిలో ముఖ్యమైన వాటికి ఆమోదం తెలిపింది. మొత్తానికి, ఈ కేబినెట్ సమావేశం రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే పలు నిర్ణయాలతో ముగిసిందని అధికారులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9.36 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తద్వారా 9.62 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. సమావేశం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. సత్యసాయి జిల్లాలో ఔట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్టింగ్ సౌకర్యం రానుంది. సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాల కేటాయింపునకు ఆమోదం ఇచ్చారు. ఏపీఐఐసీ, టీసీఎస్ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం ఇచ్చారు. ఏపీఐఐసీ, రహేజా కార్ప్ సంస్థ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం ఇచ్చారు.

# ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైల ఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది.భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది.అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది.భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేందప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించాటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# యూపీలో పడవ బోల్తా...

పంజాబ్‌కు చెందిన సుమారు 30 మంది యాత్రికులు శుక్రవారం మధ్యాహ్నం పడవలో యమునా నదిలో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో పడవ అదుపుతప్పి నదిపై ఉన్న ఫ్లోటింగ్ పాంటూన్ వంతెన (పైపా బ్రిడ్జి)ను ఢీకొట్టింది. దీంతో పడవ ఒక్కసారిగా నీటిలో మునిగిపోయింది. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, స్థానిక గజ ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 14 మందిని కాపాడి ఆసుపత్రికి తరలించగా, 10 మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన వారి కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు యమునా నదిలో తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం యోగి అధికారులను ఆదేశించారు. స్థానిక యంత్రాంగం బాధితులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఈ ఎస్ ఐ హాస్పిటల్ ను ఇక్కడే కొనసాగించాలి





### ఈఎస్ఐ లబ్ధిదారులకు మెరుగైన వైద్యం అందించాలని వినతి సిఐటియు నాయకుల డిమాండ్

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఏప్రిల్ 10** ఆదోనిపట్టణంలోనిఈ ఎస్ఐ హాస్పిటల్ దాదాపుగా 50 సంవత్సరముల నుండి కొనసాగుతున్నది. గతంలో ఇక్కడ ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్. కి రాయలసీమ జిల్లాల్లో వారందరూ వచ్చి చూపించుకునే విధంగా ఉండేది అయితే ఆదోని పట్టణంలో స్పిన్నింగ్ మిల్లులు మూతపడడం వల్ల తక్కువ కార్మికులు ఉన్నారని ఈఎస్ఐ హాస్పిటల్ ను ఇప్పుడు పది పడకల హాస్పిటల్ గా కొనసాగించడం జరుగుతున్నది. ఈఎస్ఐ హాస్పిటల్ ను మార్పు చేయకుండా ఇక్కడే కొనసాగించాలని కార్పొరేషన్ అధికారులకు మరియు ఎమ్మెల్సీ బీటీ నాయుడు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్నా పీఎస్ గోపాల్. నాయకుల లక్ష్మన్న అజీం ఖాన్ మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ప్రైవేట్ కాలేజీల్లో స్కూళ్లలో, మరియు ప్రభుత్వ రంగ సంస్థలైన మున్సిపాలిటీ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ ఉన్నది . మరియు ఆదోని పట్టణంలో ఈ మధ్యకాలంలో చాలా షాపింగ్ మాల్ లో వచ్చాయి వీటిలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈఎస్ఐ వర్తిస్తుంది. ఇప్పుడు ఈఎస్ఐ సంబంధించిన లబ్ధిదారులు చాలామంది ఉన్నారు. ఇప్పుడు ఉన్న పది పడకల హాస్పిటల్ ను యధావిధిగా కొనసాగించి డాక్టర్లను ఏర్పాటు చేసి మరిగైన వైద్యం అందించాలని కోరుతున్నాము.

అలాగే ఈఎస్ఐ హాస్పిటల్ కర్నూలుకు తరలించడం మానుకోవాలని కోరుతున్నాము. కావున తమరు దయవుంచి ఈఎస్ఐ లబ్ధిదారులకు హాస్పిటల్ ని ఇక్కడే కొనసాగించే మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఈ ఎస్ ఐ హాస్పిటల్లో మార్పు చేస్తే పెద్ద ఎత్తున లబ్ధిదారులతో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.

# సద్గురు శ్రీ సయ్యద్ అల్లా బకాష్ వలీ వారి ఉరుసు కార్యక్రమాలు.



**బేతంచెర్ల ఏప్రిల్ 10 ( నంది పత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణ శివారు నందు, పురాతన కాలం నుండి శ్రీ సయ్యద్ అల్లా బకాష్ వల్లి వారి దర్గా పుణ్య క్షేత్రంగా వెలసి ఉన్నది. ఈ దర్గా పుణ్య స్థలం నందు, అనేక వేల మంది కర్మ పీడితులు,భూత ప్రేత పిశాచాది గ్రహ పీడితులు, శారీరక, మానసిక వ్యాధి గ్రస్థులు, ఈ దర్గా చుట్టు కొన్ని గురు వారాలు ప్రదక్షిణలుచేస్తే,సకల బాధల నుండి విముక్తులగుదురని భక్త జనుల నమ్మకము. ఈ పుణ్య క్షేత్రము నందు భక్త జన సహాయంతో 11/4/2026 శనివారం రాత్రి( 1) ఒంటి గంటకు, శ్రీ స్వామి వారి గంధము కార్యక్రమం శారాదా మ్యూజికల్ బ్యాండు సెట్టు, యం.పెండెకల్ వారి మేళ తాళాలతో, ఫకీర్ల బృందంతో ఖవ్వాలి పాటలతో, కనుల పండువగా, కీర్తి శేషులు కాల్వ రామసుబ్బయ్య ఇంటి నుండి బయలుదేరి, శ్రీవారి సన్నిధికి సమర్పించ బడును. రాజా సప్లయ్ వారిచే దర్గాకు విధ్యుత్ దీపాలంకరణ చేయబడును. 12/4/2026 ఆది వారం ఉరుసు కార్యక్రమం జరుగును. ఉరుసు నాడు, భక్తులకు అన్న దాన వసతి కల్పించ బడును.ఈ దర్గాకు ఎటువంటి మడి మాణిక్యాలు లేవు. దాతల సహాయ సహకారాలతో నిత్య పూజలు మరియు ఉరుసు జరుపబడును. కావున భక్తాదులు ధారాలముగా విరాళములు ఇచ్చి, శ్రీ అల్లా బకాష్ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని దర్గా మేనేజింగ్ కమిటి మరియు సభ్యులు కోరారు.దాతలు ఎం. ఓ. పంప వలసిన చిరునామా............కాల్వ రాజ సెల్ నెం. 70327 36786. హెచ్ /నెం. 8--109. జండా పేట. బేతంచెర్ల- పిన్.నెం. 518599..అకౌంట్ నెం. 52142876773.. ఐఎఫ్ఎస్ సి కోడ్ : ఎస్బిఐ చీ0 020977..దర్గా పీఠాది పతులు మర్ హుమ్. జనాబ్ ఫకీర్ సాహెబ్.

# రేపే మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్ష.



**బేతంచెర్ల ఏప్రిల్ 10 ( నందిపత్రిక).** బేతంచెర్ల మండలం గొరుమానుకొండ మోడల్ స్కూల్ నందు 6 వ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్న, మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులకు రేపు ఆదివారం నాడు అనగా ఏప్రిల్ 12వ తేదీ నాడు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ టి. మరియా దాస్ తెలియజేశారు.పరీక్షకు హాజరయ్యేటటువంటి విద్యార్థులు, తమ హాల్ టికెట్లను, ఇంటర్నెట్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని, ప్రింట్ తీసుకొని రావాలని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించ బడుతుందని, అయితే విద్యార్థులు ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రమైన ఏ.పీ మోడల్ స్కూల్ గొరుమాను కొండ నందు హాజరు కావాలయునని తెలియజేశారు.

# లక్ష్యాలను అధిగమించి పాలసీల సేకరణ...





### ఆళ్లగడ్డ భీమా కార్యాలయంలో సంబరాలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 10 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఎల్ఐసి సాటిలైట్ బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం లక్ష్యాలను అధిగమించి బీమా పాలసీలను సేకరించిన అభివృద్ధి అధికారులు, , సి య ల్ ఐ ఏ ఏజెంట్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కడప డివిజనల్ ఆఫీసు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి 7 పిల్లర్లలో 8% అదనంగా లక్ష్యాలను చేరుకోవడం జరిగిందని అలాగే చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ( సి యల్ఐ ఏ ) బడ్జెట్ కూడా 100 కి 110 శాతం పూర్తయింది అన్నారు. ఇందుకు గాను కృషిచేసిన ప్రతి ఒక్కరిని బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పరిపాలన అధికారులు కరణం మురళీధర్ రావు, శివరాజు నాయక్ , కర్నూలు క్లియా డిప్యూటీ మేనేజర్ శ్రీదేవి, ఏజెంట్లు దూదేకుల కాశీం,వల్లి, రామకృష్ణుడు ఎస్ వి కృష్ణారెడ్డి జయసింహారెడ్డి ప్రతాపరెడ్డి మల్లికార్జున్ రెడ్డి హరిబాబు పాల్గొన్నారు.

# ఎంబాయిలో 30 కుటుంబాలు టిడిపిలో చేరిక.

### చేరిన వారికి టిడిపి కండువా కప్పిన డోన్ మాజీ ఎం ఎల్ఏ కోట్ల సుజాతమ్మ.



**బేతంచెర్ల ఏప్రిల్ 10 ( నంది పత్రిక).** బేతంచెర్ల మండలం ఎంబాయి గ్రామంలో,బేతంచర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం బేతంచర్ల మండలంలోని ఎంబాయి గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాలు వైఎస్సార్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీ కోట్ల సుజాతమ్మ కొత్తగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి, హర్షపూర్వకంగా ఆహ్వానించారు.రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై విశ్వాసంతోనే ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని సుజాతమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బేతంచెర్ల పట్టణ టిడిపి అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# డ్రంకన్ డ్రైవ్ పేరుతో ప్రజారోగ్యంతో చెలగాటం!

### ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో అశాస్త్రీయంగా తనిఖీలు




**ఆత్మకూరు ఏప్రిల్ 10, (నంది పత్రిక)** ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు వాహనదారుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ఈ తనిఖీల్లో పోలీసులు పాటిస్తున్న అశాస్త్రీయ పద్ధతులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.నిబంధనల ప్రకారం బ్రీత్ అనలైజర్ పరీక్షకు ప్రతి వాహనదారుడికి ఒక కొత్త, సీల్ చేసిన డిస్పోజబుల్ పైపును వాడాలి. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ పరీక్ష తర్వాత అదే పైపును నీటితో కడిగి మళ్లీ వేరొక వాహనదారుడికి ఉపయోగిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇది ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరమని, దీనివల్ల అంటువ్యాధులు సోకే అవకాశం ఉందని వారు భయాందోళన చెందుతున్నారు. తమకు కొత్త పైపు కావాలని కోరినా సిబ్బంది నుంచి సరైన స్పందన లేదని వాహనదారులు వాపోతున్నారు. డ్రంకన్ డ్రైవ్ పేరుతో తనిఖీలు నిర్వహించడం సమర్థనీయమే అయినా, కనీస ఆరోగ్య భద్రతను విస్మరించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ అశాస్త్రీయ పద్ధతులను నిలిపివేసి, ప్రతి పరీక్షకు కొత్త పైపులను అందుబాటులో ఉంచేలా ఆత్మకూరు సబ్ డివిజన్ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విజృంభిస్తున్న కాపర్ వైర్ దొంగలు

### 40 విద్యుత్ మోటార్ల వైర్లు చోరీ

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 10 :** కాపర్ వైరు దొంగిలిస్తున్న దొంగలకు అడ్డు అదుపు లేకుండా పోతూ ఉంది. వరుస చోరీలకు పాల్పడుతూ రైతుల గుండెల్లో అలజడులు సృష్టిస్తున్నారు. అదను చూసి, ఏ మార్చి విద్యుత్ మోటార్లకు అమర్చిన కాపరు వైర్లను అర్ధరాత్రి పూట కొడవళ్లతో కోసి ఎత్తుకెళ్లి పోతున్నారు. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న భోజనం గ్రామంలో గురువారం రాత్రి 40, విద్యుత్ మోటార్లకు చెందిన కాపర్ వైర్లను అపహరించారు. దొంగిలించిన వైర్లను సంత జూటూరు భోజనం గ్రామాల మధ్య ఉన్న పొలిమేరలో వైర్లన్నింటిని కుప్పలుగా పోసి తగలబోసి అందులో ఉన్న కాపర్ వైర్లను తీసుకొని వెళ్లారు. మరో 10 రోజులు ఉంటే వరి పంట కోతకు వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితులలో దొంగలు కాపర్ వైర్లను ఎత్తుకు వెళ్లడంతో అన్నదాతలు దిగులుతో తల్లడిపోతున్నారు. ఒక మీటర్ కాపర్ వైర్ 120 రూపాయల వరకు ధర ఉంది. ఒక్కో రైతు విద్యుత్ మోటార్కు వైరు అమర్చుకోవాలంటే 5000 రూపాయలు దాకా ఖర్చు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితులలో కాపర్ దొంగలు చోరీలకు పాల్పడుతూ ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పది రోజులకు ఒకసారి ఏదో ఒక ప్రాంతంలో దొంగలు కాపరు వైర్లను ఎత్తుకెళ్లిపోతున్నారు. కర్నూలు కడప కాలువ కట్ట ప్రాంతాలతో పాటు, కుందూనది, మద్దిలేరు వాగు పరివాహక ప్రాంతాలలో కూడా చోరీలు జరుగుతూ ఉన్నాయి. పది రోజుల క్రితం బండి ఆత్మకూరులో కూడా ఐదు మంది రైతులకు చెందిన కాపర్ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లారు. నెల రోజుల క్రితం బండి ఆత్మకూరులో ఎత్తిపోతల పథకానికి సంబంధించిన లక్ష ఇరవై వేల రూపాయల కాపరు వైరుని కూడా ఎత్తుకెళ్లారు. ప్రస్తుతం పంట కో తకు వచ్చే అవకాశం ఉండటంతో, రైతులు ముందుగానే విద్యుత్ మోటార్లను ఇంటికి తరలించుకుంటారన్న విషయాన్ని గుర్తించిన దొంగలు అదను చూసి కాపర్ వైర్లను కాజేస్తున్నారు. ఇ న్నిసార్లు దొంగతనాలు జరుగుతున్న పోలీస్ యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండటం విచారించదగ్గ విషయం.





### 12 న ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష




**మద్రిపాడు ఏప్రిల్ 10నంది పత్రిక :** నందవరం ఆదర్శ పాఠశాల నందు 6వ తరగతి లో ప్రవేశం కొరకు ఈ నెల 12 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మీ నారాయణ తెలియజేశారు.దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులు షషష.ఖజూఎం.ఖజూషటంం.అఅ సైట్ నుండి గాని లేదా ఆదివారం ఉదయం 8.30 కి పాఠశాలకు చేరుకొని గాని హాల్ టికెట్ తీసుకొని పరీక్షకు హాజరు కావలసిందిగా కోరారు.

# పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.





**రానున్న స్థానిక ఎన్నికల్లో మన సత్తా చాటుదాం.**

**-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 10నంది పత్రిక పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. జి.కొండూరు పి.ఏ.సి.ఎస్ (సొసైటీ)లో రైతులు, స్థానిక నాయకులతో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ సొసైటీ నుంచి రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. జి.కొండూరు గ్రామంలో అభివృద్ధి పనుల పురోగతి తెలుసుకున్నారు. జవాబుదారీతనంతో పారదర్శక పాలన అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. అమరావతిపై జగన్ చేస్తున్న కుట్రల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు.

ఐకమత్యంగా పార్టీ అఖండ విజయానికి కృషి చేయాలన్నారు. అనంతరం స్థానిక నాయకులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ని, మండల పార్టీ అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావుని ఘనంగా సత్కరించారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కించపరిస్తే సహించేది లేదు: శిల్పా చక్రపాణి రెడ్డి



ఆత్మకూరు: ఏప్రిల్ 10, ( నంది పత్రిక ) ఆత్మకూరులో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, మహిళా కార్యకర్తలను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రాధాకృష్ణ వ్యాఖ్యలకు నిరసనగా ఆత్మకూరు పోలీస్ స్టేటస్ లో శుక్రవారం వైఎస్సార్సీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ రాధాకృష్ణపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మీడియా ముసుగులో ఉండి రాజకీయ ప్రత్యర్థులపై విషం చిమ్మడం దుర్మార్గమని, వైఎస్సార్సీపీ కార్యకర్తలను వెన్నెముక లేని బ్యాచ్‌గా అభివర్ణించడం ఆయన అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. ముఖ్యంగా మహిళలను కించపరిచేలా మాట్లాడటం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. మహిళల ఆత్మగౌరవంతో ఆటలాడుకుంటున్న రాధాకృష్ణపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర హోం శాఖతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించాలని కోరారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక మీడియా సంస్థ అధిపతి బాధ్యత మరిచి వ్యక్తులను వ్యక్తిగతంగా దూషించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాధాకృష్ణపై కఠిన చర్యలు తీసుకునే వరకు వైఎస్సార్సీపీ శ్రేణులు విశ్రమించబోవని శిల్పా చక్రపాణి రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు పీఎం సూర్య ఘర్ పథకం వరం లాంటిది...

**సౌర విద్యుత్ తో పర్యావరణానికి మేలు...**

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**

**కొత్తపేటలో పీఎం సూర్య ఘర్ పథకం ప్రారంభోత్సవం,**

**బిళ్ళకుర్రు సబ్ స్టేషన్ లో రూ.1.50 కోట్లతో ఏర్పాటు చేసిన**

**11 కెవి ట్రాన్స్ఫార్మర్లు 11 కె.వి బ్రేకర్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న**

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**



కొత్త పేట బ్యూరో చీఫ్ ఏప్రిల్ 10నంది పత్రిక ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు పీఎం సూర్య ఘర్ పథకం వరం లాంటిదని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ముందుగా బిళ్ళకుర్రు సబ్ స్టేషన్ వద్ద మోడేకుర్రు, గొలకోటివారిపాలెం గ్రామాలకు 24 గంటలు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయడానికి రూ.1.50 కోట్లతో ఏర్పాటుచేసిన 11 కెవి లైన్ ట్రాన్స్ఫార్మర్లు, 11 కెవి బ్రేకర్ ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. అనంతరం కొత్తపేట గోగువారి పేటలో పీఎం సూర్య ఘర్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ యూనిట్ లను ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనల్లో భాగంగా పీఎం సూర్య ఘర్ తరపున ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 2కేవీ ఉచిత విద్యుత్ అందించాలనే లక్ష్యంతో, సోలార్ పలకలు ఇంటిపై అమరుస్తున్నారన్నారు. దీనితో ఉచిత విద్యుత్ పొందడంతో పాటు ఇంకా విద్యుత్ మిగిల్తే విద్యుత్ సంస్థలకు విక్రయించి ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. పీఎం సూర్య ఘర్ లో భాగంగా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 2కెవి విద్యుత్ సౌకర్యం కల్పనలో భాగంగా రూ.1.50లక్షల ఉచిత సౌర యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 2 కెవి కి సుమారు 240 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఎస్సి, ఎస్టీలు ఈ సౌర యూనిట్ ను ఉచితంగా పొందవచ్చన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు వినియోగించుకుంటున్న వాళ్ళు మొత్తం 12,243 మందిని గుర్తించడం జరిగిందన్నారు. వీరందరికీ ఉచితంగా సౌర యూనిట్ ఏర్పాటు చేస్తామని అధికారులు కోరారన్నారు. వారిలో 3,278 మంది ముందుకు వచ్చారన్నారు. వీరిలో 3,189 మంది ఎస్సీ లబ్ధిదారులు,89 ఎస్టీ లబ్ధిదారులు ఉన్నారన్నారు. వీరందరికీ రూ.1.50 లక్షల ఉచిత సౌర విద్యుత్ యూనిట్ వారి ఇంటి పై ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీరంతా 240 యూనిట్లు ఉచిత విద్యుత్తు సౌకర్యం పొందడమే కాకుండా రూ.200 నెలకు అద్దె కూడా పొందుతారన్నారు. పీఎం సూర్య ఘర్ ప్రాజెక్టులో ఉచితంగా సోలార్ ప్యానల్స్ పెట్టడంతో పాటు సంవత్సరానికి రూ.2400 అద్దె కూడా అందించడం జరుగుతుందన్నారు. ఉచితంగా కరెంటు పొందడంతో పాటు అద్దె కూడా పొందవచ్చన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి ఎక్కువ మంది లబ్ధిదారులు ఆకర్షితులు కాకపోవడం సరి కాదన్నారు. అవగాహన లేక కొందరు ఈ పథకానికి దూరంగా ఉంటున్నారని, ఈ పథకం వల్ల ఎంతో లబ్ధి జరుగుతుందన్నారు. ఎస్సీ ,ఎస్టీ లబ్ధిదారులకు ఇదొక మహత్తరమైన అవకాశం అన్నారు. ఈ పథకం లబ్ధిదారులు ఉచిత సౌర యూనిట్టు, 240 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.200 అద్దె లభించడంతోపాటు పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారమవుతామన్నారు. సోలార్ విద్యుత్తు ని ప్రమోట్ చేసినట్లు కూడా అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పర్యావరణానికి ఎటువంటి నష్టం లేకుండా విద్యుత్తు పొందవచ్చన్నారు. ఓసి, బిసి, ఈబీసీ తదితర ఇతర వర్గాలవారు 3కెవి సోలార్ ప్యానల్ వేసుకోవడం ద్వారా రూ.78,000 సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. రూ.1.20 లక్షల బ్యాంకు రుణ సదుపాయం కూడా ఉంటుందన్నారు. ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తి అయితే ఆదాయం కూడా పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులను అభినందించారు.

## అంకూర్ మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన.

**అంకూర్ విత్తనాలతో రైతుకు లాభం.**



కేసముద్రం, ఏప్రిల్ 10(నంది పత్రిక): అంకూర్ కంపెనీ విత్తనాలతో రైతులకు లాభమని కంపెనీ టి.ఎస్.ఎం నాగేంద్రబాబు అన్నారు. శుక్రవారం ఇనుగుర్తి గ్రామంలో నాగెల్లి సంపత్ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన అంకూర్ సీడ్స్ ద్వారా వచ్చిన భాస్కర రకం మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శనలో పాల్గొన్న వివిధ గ్రామాల రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భాస్కర అనే రకము చాలా మంచిదని, మొక్కజొన్న చేను గాలి, వర్షం వచ్చిన అడ్డం పడదని, కంకి కలరు బాగుంటుందని, చివరిదాకా గింజలు ఉంటాయని, మార్కెట్లో కూడా అధిక రేటు పడుతుందని, రైతులు ఈ విత్తనం వాడడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఏఎంసీ డైరెక్టర్ కొట్టం రాము, కోమటిపల్లి సర్పంచ్ మద్దెల బిక్షపతి రైతులకు మంచి సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ ఎడవల్లి శ్రీనివాసరెడ్డి, ఇనుగుర్తి డీలర్ కాసాని ఐలయ్య, కంపెనీ ప్రతినిధి గండి శ్రీనివాస్, సృజన్, యాకన్న, వీరన్న, బాలు నాయక్, వివిధ గ్రామ రైతులు 140 మంది పాల్గొన్నారు.



# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 10నంది పత్రిక

భీమవరం పట్టణంలోని పి.పి. రోడ్డులో ఈవీఎంలు భద్రపరిచిన ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదామును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం సాధారణ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాములో ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను ఆమె సమగ్రంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, 24 గంటల భద్రతా సిబ్బంది విధులు, అగ్నిమాపక పరికరాలు, అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదాములో భద్రతా ప్రమాణాలు ఎలాంటి లోపాలు లేకుండా కొనసాగుతున్నాయో లేదో ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత కీలకమైన అంశమని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా గోదాములను క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్ర నివేదికలను సమర్పించడం జరుగుతుందని చెప్పారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆమె ఆదేశించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు గోదాముల పరిసర ప్రాంతాల్లో సంచరించినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. గోదాములోని రికార్డులు, లాగ్‌బుక్స్ తదితరాలను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయడం ద్వారా ఈవీఎంల భద్రతను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ఎన్నికల విభాగం ఇంచార్జ్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు, సిబ్బంది వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



## మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలి.

**మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత, వైస్ చైర్ పర్సన్ అల్లం రమ**



కేసముద్రం, ఏప్రిల్ 10 (నంది పత్రిక):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళీలు గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులు వసతి, ఆహార నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులు శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ తప్పకుండా అమలు చేయాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు. హాస్టల్ గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులను సూచించారు. కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. మంచి ఫలితాలు సాధించడం ద్వారా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని, సమాజంలో గౌరవం పొందవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## రాయలసీమ ప్రాజెక్టులపై చంద్రబాబు వివక్ష: అనంతపురం జిల్లా వైసీపీ నేతల ధ్వజం

రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి చులకన భావంతోనే ఉన్నారని, సీమ అభివృద్ధిని ఆయన అడ్డుకుంటున్నారని అనంతపురం జిల్లా వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాధన కోసం పోరాటాన్ని ఉద్ధృతం చేస్తూ అనంతపురంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను అర్ధాంతరంగా నిలిపివేయడం వెనుక ఒక పెద్ద కుట్ర దాగి ఉందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. తాను చెబితేనే చంద్రబాబు ఈ పనులు ఆపేశారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించినా, దానిపై మన ముఖ్యమంత్రి మౌనంగా ఉండటం సీమ ప్రజల పట్ల ఆయనకున్న నిర్లక్ష్యాన్ని చాటుతోందని దుయ్యబట్టారు.



# చెత్తా శుద్ధీకరణ త్వరితగతిన పూర్తి చేయాలి





## జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారి డా. ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక...** నగరంలోని ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణలో భాగంగా గార్గేయపురం డంప్‌యార్డులో నిల్వ ఉన్న లెగసీ వ్యర్థాలను బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా త్వరితగతిన శుద్ధి చేసి, భూభాగాన్ని పునర్వినియోగానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి దేవనగర్‌లోని మురుగు శుద్ధి కేంద్రం (ఎస్టీపీ), గార్గేయపురం డంప్యార్డును పరిశీలించారు. గార్గేయపురం డంప్‌యార్డులో సుమారు 15 ఎకరాల్లో పేరుకుపోయిన లెగసీ వ్యర్థాలపై బయో మైనింగ్, బయో రిమీడియేషన్ ప్రక్రియలను వేగవంతం చేసి, రికవర్డ్ మెటీరియల్ను శాస్త్రీయంగా వర్గీకరించి వినియోగించాలన్నారు. తదనంతరం వేస్ట్ టు ఎనర్జీ యూనిట్, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎంఆర్ఎఫ్) ప్లాంట్ల స్థాపనకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, అమలు దశకు తీసుకెళ్లాలని ఆదేశించారు. దేవనగర్ వద్ద మురుగు శుద్ధి కేంద్రం నిర్వహణను స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపీ) ప్రకారం మెరుగుపరచాలని, ట్రీటెడ్ వాటర్ నాణ్యతను నిరంతరం మానిటరింగ్ చేయాలని సూచించారు. అదేవిధంగా, సంబంధిత మౌలిక వసతుల నిర్వహణ బాధ్యతలను త్వరలో పబ్లిక్ హెల్త్ విభాగం నుండి కార్పొరేషన్‌కు బదిలీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ గుర్రప్ప, డిఈ యూ.వెంకటేశ్వర్లు, ఏఈ నాగశేష, నగరపాలక ఎస్ఈ రమణమూర్తి, కార్యదర్శి నాగరాజు, ఎంఈలు గిరిరాజ్, డిఈఈలు పవన్, ఏఈ వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి గ్రామంలో మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి.




**కేసముద్రం, ఏప్రిల్ 10(నంది పత్రిక):** మండలానికి కేవలం ఒక మార్క్ ఫెడ్ సెంటర్ మాత్రమే ఏర్పాటు చేయడం వల్ల రైతులు తమ మక్కలను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఎంసిపిఐయు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో ఎంసిపిఐయు అనుబంధ ఎఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదనపు కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలని, అందులో భాగంగానే ఉప్పరపల్లి గ్రామంలో కూడా సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. దీని మూలంగా రైతులు సులభంగా తాము పండించిన పంటలను అమ్ముకోవడానికి ఉపయోగపడుతుందని, గ్రామాల వారీగా కార్మికులకు పని కల్పించినట్లు అవుతుందన్నారు. దీనిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి, మండలంలో అదనపు కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే అదనపు సెంటర్లు ఏర్పాటు చేయకపోతే దశలవారీగా పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలుస సంపత్, బట్టు మురళి, సకినాల నరేష్, కంకల శ్రీనివాస్, దేశెట్టి సాంబయ్య, మర్వాల కుమారస్వామి, ఏర్పుల రాజాలు, మెండే యాకస్వామి, గుండెబోయిన అశోక్, రైతు మరాఠి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# డయాగ్నొస్టిక్ బ్లాక్‌లో రోగుల మెరుగైన సేవల కొరకు తక్షణ చర్యలు





## డాక్టర్ కె. వెంకటేశ్వర్లు

**కర్నూలు నంది పత్రిక...** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాగ్నొస్టిక్ బ్లాక్‌లో రోగుల మెరుగైన సేవల కొరకు తక్షణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు తెలిపారు. డయాగ్నొస్టిక్ బ్లాక్‌లో శాంపిల్ సేకరణ, శాంపిల్ నమూనా మరియు శాంపిల్ రిపోర్ట్స్ ఇచ్చే ప్రదేశంలో జనాలు భారీగా గుమిగూడటం, క్యూ పద్ధతి పాటించకపోవడం వల్ల రిపోర్టుల జారీలో జాప్యం జరుగుతున్నట్లు గుర్తించామని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో డయాగ్నొస్టిక్ విభాగాధిపతులతో అత్యవసర సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంపిల్ రిపోర్టుల సేకరణ కోసం వచ్చే వారు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు పటిష్టమైన క్యూ పద్ధతిని అమలు చేస్తున్నాము. ప్రజలు వరుస క్రమంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనివల్ల గందరగోళం తగ్గి, సేవలు వేగంగా అందుతాయన్నారు. అదే విధంగా ప్రస్తుతం గర్భిణీ స్త్రీలకు సంబంధించిన రక్త నమూనాల సేకరణ, రిపోర్ట్స్ మరియు జబ్బూ లాంటి పరీక్షలు డయాగ్నొస్టిక్ బ్లాక్‌లోనే జరుగుతున్నాయి. దీనివల్ల గర్భిణీలు ఇతర రద్దీ ప్రాంతాల్లో వేచి ఉండాల్సి వస్తోంది. వారి సౌకర్యార్థం, ఈ పరీక్షలన్నింటినీ త్వరలోనే వీజు (మాతృ శిశు ఆరోగ్య) బ్లాక్‌లోనే నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాము. దీనివల్ల వారికి వేచి ఉండే శ్రమ తప్పడమే కాకుండా, సేవలు మరింత వేగంగా అందుతాయన్నారు. సాంకేతిక కారణాల వల్ల లేదా రద్దీ వల్ల రిపోర్టులు ఆలస్యం కాకుండా చూడటమే మా ప్రాధాన్యత. సిబ్బంది పనితీరును మెరుగుపరిచి, పరీక్షలు పూర్తయిన వెంటనే రిపోర్టులు రోగులకు చేరేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆసుపత్రికి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన సేవలు అందించేందుకు మేము కట్టుబడి ఉన్నామన్నారు.

# అన్నదాత సంక్షేమం మోదీ లక్ష్యం

## - బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ



**బద్వేల్, ఏప్రిల్ 10 (నంది పత్రిక ):** దేశంలోని రైతుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కేంద్రంలోని ఎన్.డి.ఏ ప్రభుత్వం పనిచేస్తోందని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ( ఏఎంసి ) చైర్మన్ నారిశెట్టి సుప్రజ కొనియాడారు. ఖరీఫ్ 2026 సీజన్‌కు గాను ఎరువుల సబ్సిడీకి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిరంతరం రైతు శ్రేయస్సు కోసం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో రైతులకు భారంగా మారకుండా ఉండేందుకు కేంద్రం 41,534 కోట్ల భారీ సబ్సిడీని కేటాయించడం శుభపరిణామన్నారు. గణనీయమైన పెంపు గత ఖరీఫ్ సీజన్‌తో పోలిస్తే ఈసారి అదనంగా ₹4,317 కోట్లను కేంద్రం కేటాయించింది. రైతులపై పడని భారం: అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ, మన దేశ రైతులపై ఆ భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుందని ఆమె తెలిపారు. ఎరువుల లభ్యత: రైతులకు ఎలాంటి కొరత లేకుండా డీఏపీ (డి ఎ పి ) మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులను సరసమైన ధరలకే అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు. అన్నదాతకు అండగా ఎన్.డి.ఏ రైతును రాజు చేయాలన్నదే మోదీ సంకల్పమని, అందులో భాగంగానే వ్యవసాయ ఖర్చులను తగ్గించేలా సబ్సిడీల రూపంలో పెద్దపీట వేస్తున్నారని సుప్రజ పేర్కొన్నారు. ఈ నిధుల కేటాయింపు ద్వారా ఖరీఫ్ సాగులో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహిళల పట్ల అసభ్యత తగదు


## పోరుమామిళ్ల జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 10 (నంది పత్రిక ):** ఇటీవల ఆర్కే రాధాకృష్ణ వైఎస్సార్సీపీ కుటుంబాలకు చెందిన మహిళలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయాల్లో విమర్శలు అనేవి కేవలం ప్రజా సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపైనే ఉండాలి తప్ప, ఇంట్లోని మహిళలను రాజకీయంలోకి లాగి వారిని కించపరచడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. విలేకరులైనా, రాజకీయ నాయకులైనా ఏ పార్టీకి సంబంధించిన వారైనా సరే, సమాజంలో స్త్రీలకు ఇచ్చే గౌరవానికి భంగం కలగకుండా మాట్లాడటం కనీస ధర్మమని ఆయన గుర్తు చేశారు. స్త్రీ అంటే ఒక శక్తి అని, ప్రతి ఇంట్లో వెలుగు నింపే తల్లి, చెల్లి, భార్య రూపంలో ఉన్న ఆడబిడ్డలను గౌరవించడం మన భారతీయ సంస్కృతిలో భాగమని లక్ష్మయ్య కొనియాడారు. రాజకీయ లబ్ధి కోసం లేదా వ్యక్తిగత కక్షల కోసం మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడటం లేదా వారిని అవమానపరిచే విధంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని, అలాంటి ధోరణిని సమాజంలో ఎవరూ అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు. నాయకులు తమ మేధస్సును అభివృద్ధి పనుల గురించి చర్చించడానికి, ప్రజా సంక్షేమానికి కొత్త దారులు వెతకడానికి ఉపయోగించాలే తప్ప, ఎదుటివారి కుటుంబ సభ్యుల వ్యక్తిత్వ హననం చేయడానికి కాదని హితవు పలికారు. స్త్రీలను గౌరవించిన చోటే అభివృద్ధి ఉంటుందని, ఇకనైనా మహిళల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# నేషనల్ హై స్కూల్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

## ఫీజు కట్టలేనందున పిల్లలను విద్యకు దూరం చేస్తున్న స్కూల్ యజమాన్యం




**నంది పత్రిక ఆదోని ఏప్రిల్ 10** ఆదోని పట్టణంలో నేషనల్ హై స్కూల్ లో చదువుతున్నమొహమ్మద్ (8వ తరగతి), ఇమ్రాన్ (3వ తరగతి) అనే విద్యార్థులను, గత మూడు నెలలుగా స్కూల్ ఫీజులు చెల్లించలేదనే కారణంతో పాఠశాలలోకి అనుమతించకుండా, అకాడమిక్ పరీక్షలు కూడా రాయనివ్వకుండా నిలిపివేశారు. వారి తండ్రి పలు మార్లు అభ్యర్థన చేసిన , పాఠశాల నిర్వహణ ఎటువంటి కరుణ చూపకుండా, పిల్లలను విద్య నుండి దూరం చేస్తున్నది. ఇది విద్య హక్కుకు విరుద్ధమైన చర్య. కాబట్టి, సంబంధిత విద్యా అధికారులు గౌరవనీయులు, ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించి, విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించి, వారి చదువును కొనసాగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుకుంటున్నాము. అలాగే, ఈ ఘటనకు బాధ్యులైన స్కూల్ కొరస్పాండెంట్ గోపాల్ రెడ్డి గారిపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరినారు

# "దోమల నియంత్రణ " ఫ్రైడే డ్రైడే "తోనే సాధ్యం

## టి. నరసింహా రెడ్డి సబ్ - యూనిట్ ఆఫీసర్



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 10 (నంది పత్రిక ):** దోమల నియంత్రణ ప్రజల అందరి భాగస్వామ్యం తోనే సాధ్యం అవుతుందని, ప్రతి ఒక్కరు ప్రతి ఇంటిలో ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తే, దోమలు అభివృద్ధి చెందకుండా నివారించ వచ్చు అని, ప్రతి వక్కరు దోమ తెరలు వాడటం శ్రేయస్కరమని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ రోజు పోరుమామిళ్ల మండలంలో 1,2,3, వార్డ్ సచివాలయం లలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది. వైద్య సిబ్బంది ఇల్లులు తిరిగి బానలు, ఫ్రిజ్జులు, డ్రమ్ములు, టైర్లను, కూలర్స్ ను పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. కాచి వడగట్టిన నీటిని త్రాగాలని సూచించారు. వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి, వేల రూపాయలు పోగొట్టుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా నరసింహా రెడ్డి మాట్లాడుతూ, దోమల వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధులు వస్తాయన్నారు. ఏ జబ్బులు వచ్చిన భయపడవలసిన అవసరం లేదన్నారు. నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్ లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిలో ప్రతి ఒక్కరూ వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ధోమ!! ఎంత కంత్రీ ధానివే అటు పక్కా ఉంటావు ఇటు పక్కా ఉంటావు చటుక్కున కాటేసి సటు క్కున పోతావు అనే పాటను పాడి నరసింహ రెడ్డి పలువురిని అలరింపజేసారు. ఈ కార్యక్రమం లో ఈ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ అధికారి, సాదు వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ సాధు సత్యనారాయణ, స్వామి రంగయ్య, ఏ ఎన్ ఏం , రేష్మా, ఎం ఎల్ పి హెచ్ , వైద్యసిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు,.

# పట్టణ కాలనీలలో గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి.



**బేతంచర్ల ఏప్రిల్ 10 (నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని బైటిపేట హనుమాన్ నగర్ కాలనీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి బేతంచెర్ల పట్టణంలో మరియు మండలంలోని బలపాల పల్లె గ్రామంలో శుక్రవారం పర్యటించడ మైనది. బైటిపేట లో ఈ మధ్యకాలంలో ప్రమాదానికి గురై ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వైసిపి నాయకుడు అడపాల పవన్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసు కున్నారు. హనుమాన్ నగర్ కాలనీ వాసులు వైసిపి నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. గజ మాలతో సత్కరించారు. అనంతరం కాలనీ లోని వైఎస్ఆర్సిపి నాయకుల ఇండ్ల దగ్గరికి వెళ్లి,అందరిని ఆప్యాయంగా పలకరించారు. ధైర్యంగా ఉండాలని ఏమైన సమస్యలు వస్తే,తమ దృష్టికి తీసుకురావాలని అర్జున్ రెడ్డి వారికి తెలిపారు. బుగ్గన అర్జున్ రెడ్డి వెంట బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి,బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్.చలంరెడ్డి. శ్రీ మద్దులేటీలక్ష్మి నర సింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సిహెచ్ లక్ష్మి రెడ్డి,రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబురెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రా రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్,పబ్లిసిటీ వింగ్ మాజీ భాద్యుడు వలి భాష, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి చిన్న ఎద్దులన్న, వైసిపి నాయకులు పిక్కిలి మనోహర్ నాయుడు,నిరంజన్, తిమ్మరాజు,లక్ష్మీకాంతరెడ్డి, కమల్,యేసయ్య,రామశేఖర్, నరేష్,చింటూ,రాయుడు,గోపాల్, సురేంద్ర నాయుడు,కేశవ నాయుడు, మంగలి శ్రీనివాసులు,సంజీవుడు, అనిల్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బలపాల పల్లె గ్రామంలోని మమ్మంతు మధుక్రిష్ణ & మహాలక్ష్మి కూతుర్లు మహిమ, మంజీరా కేశ ఖండన కార్యక్రమంలో పాల్గొని,గ్రామ వైసిపి నాయకుల కార్యకర్తల ఇండ్ల దగ్గరికి వెళ్లి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు అభివాదం తెలుపుతూ చిరునవ్వుతో అందరినీ పలకరిస్తూ ప్రజలతో మమేక మయ్యారు.



# హైదరాబాద్-విజయవాడ మధ్య విమాన సర్వీసు

## ఫ్లై 91 విమాన సర్వీసును ప్రారంభించిన రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్ - విజయవాడ మధ్య ప్రయాణించే వారికి శుభవార్త. ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై 91 తన నూతన సర్వీసులను తెలుగు రాష్ట్రాల మధ్య అధికారికంగా ప్రారంభించింది. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడంతో పాటు, సామాన్యులకు విమాన ప్రయాణాన్ని చేరువ చేసే లక్ష్యంతో ఫ్లై 91 సంస్థ తన కార్యకలాపాలను విస్తరించింది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ నూతన సర్వీసును శ్రీకాకుళం నుంచి వర్చువల్‌గా పచ్చజెండా ఊపి ఈ సర్వీసును శుక్రవారం ప్రారంభించారు. తక్కువ ధరలో వేగవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం. విమాన సర్వీసును ప్రారంభించిన అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

# పట్టణ కాలనీలో గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి.





**బేతంచర్ల ఏప్రిల్ 10 (నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి బేతంచెర్ల పట్టణంలో మరియు మండలంలోని బలపాల పల్లె గ్రామం లో శుక్రవారం పర్యటించడమైనది. హనుమాన్ నగర్ కాలనీ వాసులు వైసిపి నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.గజ మాలతో సత్కరించారు. అనంతరం కాలనీ లోని వైఎస్ఆర్సిపి నాయకుల ఇండ్ల దగ్గరికి వెళ్లి,అందరిని ఆప్యాయంగా పలకరించారు. ధైర్యంగా ఉండాలని ఏమైన సమస్యలు వస్తే,తమ దృష్టికి తీసుకురావాలని అర్జున్ రెడ్డి వారికి తెలిపారు.బుగ్గన అర్జున్ రెడ్డి వెంట బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రా రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్,పబ్లిసిటీ వింగ్ మాజీ భాద్యుడు వలి భాష, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి చిన్న ఎద్దులన్న, వైసిపి నాయకులు పిక్కిలి మనోహర్ నాయుడు, నిరంజన్, తిమ్మరాజు, లక్ష్మీకాంతరెడ్డి, కమల్, యేసయ్య, రామశేఖర్, నరేష్, చింటూ, రాయుడు, గోపాల్, సురేంద్ర నాయుడు, కేశవ నాయుడు, మంగలి శ్రీనివాసులు, సంజీవుడు, అనిల్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే బలపాల పల్లె లో మమ్మంతు మధుక్రిష్ణ & మహా లక్ష్మి కూతుర్లు మహిమ, మంజీరా కేశ ఖండన కార్యక్రమంలో పాల్గొని గ్రామ వైసిపి నాయకుల కార్యకర్తలఇండ్ల దగ్గరికి వెళ్లి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు అభివాదం తెలుపుతూ చిరునవ్వుతో ప్రశజాలతో మమేక మయ్యారు.

# డిజిటల్ జనగణనతోనే దేశాభివృద్ధి సాధ్యం



## ఇంచార్జ్ ఆఫీసర్ బి. భారతి

**నందిపత్రిక -ప్యాపిలి** దేశ భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనలో జనగణన అత్యంత కీలకమైనదని, క్షేత్రస్థాయిలో సిబ్బంది అంకితభావంతో పనిచేసి గణనను విజయవంతం చేయాలని ఇంచార్జ్ ఆఫీసర్ బి. భారతి పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న 'జనగణన-2027' రెండవ రోజు శిక్షణ కార్యక్రమానికి శుక్రవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న గణనకారులు, సూపర్వైజర్లకు ఆమె కీలక దిశానిర్దేశం చేశారు.శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గతానికి భిన్నంగా 2027 జనగణనను పూర్తిస్థాయిలో డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి సమాచారాన్ని ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందని, దీనివల్ల సమాచార సేకరణలో పారదర్శకత పెరగడమే కాకుండా, తప్పులు దొర్లే అవకాశం ఉండదని వివరించారు. ప్రజల నుంచి సేకరించే ప్రతి వివరమూ దేశ ప్రగతికి పునాది వంటిదని ఆమె పేర్కొన్నారు. అధికారులకు సూచనలుశిక్షణకు హాజరైన సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కళాశాలలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. శిక్షణార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించి, తాగునీటి సదుపాయంపై సంతృప్తి వ్యక్తం చేశారు. డిజిటల్ శిక్షణకు ఆటంకం కలగకుండా ఇంటర్నెట్, నిరంతర



విద్యుత్ సరఫరా ఉండేలా పర్యవేక్షించారు. అనంతరం, క్షేత్రస్థాయిలో డేటా సేకరణ సమయంలో ఎదురయ్యే సవాళ్లు, సాంకేతిక సందేహాలను ఆమె నివృత్తి చేశారు. ప్రజలతో మర్యాదగా ప్రవర్తిస్తూ ఖచ్చితమైన వివరాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, మాస్టర్ ట్రైనర్లు పెద్ద సంఖ్యలో జనగణన సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యదర్శులకు పనిష్మెంట్ల కొరడా

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 10 :** ఇంట్రాక్టివ్ వెరిఫికేషన్ రెస్పాన్ సిస్టం ( ఐ వి ఆర్ ఎస్ ) విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్న కార్యదర్శుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ ఉంది. పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ పనిష్మెంట్ల కొరడాను ఝులిపించారు. మార్చి 31 వరకు ఐవిఆర్ఎస్ కాల్స్ విషయంలో తక్కువ శాతం నమోదైన గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. బండి ఆత్మకూరు మండలంలో మూడు గ్రామపంచాయతీలు ఐవిఆర్ఎస్ కాల్స్ లో తక్కువ శాతం నమోదైనట్లుగా గుర్తించారు. పార్నపల్లి లో 33.3, ఎర్రగుంట్లలో 25 శాతం, ఈర్నపాడులో 36. 7 శాతం తక్కువగా నమోదు అయ్యాయి. ఈ మూడు గ్రామపంచాయతీ కార్యదర్శులకు పనిష్మెంట్ విధించాలని పంచాయతీరాజ్ కమిషనర్ నుండి జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు అందాయి. ఈ మేరకు ముగ్గురు కార్యదర్శులకు కోవెలకుంట్ల మండల పరిధిలో చెత్త సేకరించే విధానంలో ప్రజలకు అవగాహన కల్పించాలని మూడు రోజులపాటు పనిష్మెంట్ విధించారు. ఐవిఆర్ఎస్ కాల్స్ విధానంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతుంది. నంద్యాల జిల్లాలోని బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామం పారిశుద్ధ విషయంలో నంబర్ వన్ గా నిలిచిందని



చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అయితే ఐవీఆర్ఎస్ కాల్స్ విషయంలో పార్నపల్లి గ్రామం తక్కువ శాతం నమోదు కావడం వింతగొలుపుతూ ఉంది. చెత్త సేకరణ విషయంలో ప్రజలకు ఐ వి ఆర్ యస్ కాల్స్ వచ్చిన నేపథ్యంలో, సేకరణ బాగా జరుగుతూ ఉంటే ఒకటి నొక్కమని లేకపోతే రెండునొక్కమని సిస్టం అడుగుతుంది. ఈ విషయంలో ప్రజలలో అవగాహన లేక రెండు నొక్కుతున్నారు. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ వచ్చిన నేపథ్యంలో కాల్ ను తిరస్కరించినప్పటికీ తిరస్కారం కిందే పరిగణలోకి తీసుకుంటున్నారు. ఈ కారణంగానే చాలామంది కార్యదర్శులు పనిష్మెంట్లకు గురి అవుతూ ఉన్నారు. ఈ కోవలోనే మండలంలోని మూడు గ్రామాల కార్యకర్తలు పనిష్మెంట్లకు గురి అయ్యారు. ప్రజలలో ఈ విషయాన్ని పూర్తిగా అవగాహన కల్పించేందుకే ప్రభుత్వం యంత్రాంగం పనిష్మెంట్లను విధిస్తూ ఉందని తెలుస్తోంది. గ్రామాలలో చెత్త సేకరణ బాగా జరుగుతున్నప్పటికీ కాల్స్ వ్యవహారం కారణంగా ఎంకిపెళ్లి సుబ్బి చావుకు వచ్చింది అన్నట్లుగా అధికారుల పరిస్థితి మారింది. పనిష్మెంట్ల వరకే అధికారులు సరిపుచ్చుతే వ్యవహారం బాగానే ఉంటుంది. మ్యూటేషన్ల వ్యవహారంపై ఐవిఆర్ఎస్ కాల్స్ ఇలా కారణంగా రాష్ట్రంలో కొంతమంది ఉద్యోగులు ఏకంగా సస్పెండ్ కు గురి కావడం బాధాకరమైన విషయం.

**చెత్త సేకరణలో 100 శాతం లక్ష్యాలు** బండి ఆత్మకూరు మండలంలో చెత్త సేకరణ విషయంలో పలు గ్రామపంచాయతీలు 100 శాతం లక్ష్యాన్ని సాధించాయి. కాకనూరు, సోమయాజుల పల్లె, వెంగళరెడ్డిపేట, జి లింగాపురం గ్రామ పంచాయతీలు 100 లక్ష్యాన్ని సాధించాయి. వీటితోపాటు చిన్న దేవలాపురం 87.5, కడమల కాలువ 80 శాతం,

సంత జూటూరు 80 శాతం, నారాయణపురం 75 శాతం లక్ష్యాన్ని సాధించాయి. ఈ గ్రామాలలో ఐ వి ఆర్ యస్ కాలల్స్ విషయంలో ఒకటి నొక్కుడు బాగానే నొక్కినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ఈ పంచాయతీలు సరియైన లక్ష్యానికి చేరుకున్నాయి.

# ఘనంగా ప్రధానమంత్రి ఎస్సీ ఎస్టీ సూర్యఘర్ యోజన ఉత్సవ్" సోలార్ కార్యక్రమం



## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**కర్నూలు నంది పత్రిక...** ఘనంగా ఎస్సీ/ఎస్టీ వినియోగదారులకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించే లక్ష్యంతో "ప్రధానమంత్రి ఎస్సీ ఎస్టీ సూర్యఘర్ యోజన ఉత్సవ్" సోలార్ కార్యక్రమాన్ని పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం నెర్వాడ గ్రామంలో విద్యుత్తు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చరిత రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా విద్యుత్ బిల్లుల బకాయిలకు రాయితీలు, సులభ వాయిదాలు అందించి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎంపీడీవో ఎన్ ఎస్ రెడ్డి, విద్యుత్ అధికారులు, నెరవాడ టిడిపి లీడర్ జాఫర్, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్తంగా ప్రారంభమైన తొలి డిజిటల్ జనగణన

### క్షేత్రస్థాయిలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు సమగ్ర శిక్షణ

### 2027 గృహ మరియు జనగణన డేటా సేకరణను సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.




**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 10నంది పత్రిక** దేశవ్యాప్తంగా తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న జనగణన ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె తెలిపారు. శుక్రవారం భీమవరం మున్సిపల్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు "భారతదేశ జనాభా గణన 2027"కు సంబంధించిన ఇళ్ల జాబితా మరియు గృహ గణనపై నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మే 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే గృహాల జాబితా ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. 2027 జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో గృహాల జాబితా ప్రక్రియ నిర్వహించబడగా, రెండవ దశలో అసలైన జనాభా గణన ఫిబ్రవరి 1, 2027 నుండి ప్రారంభమవుతుందని వివరించారు. దేశవ్యాప్తంగా తొలిసారిగా పూర్తి డిజిటల్ విధానంలో గృహ మరియు జనగణన నిర్వహించడం ఒక వినూత్నమైన మార్పు అని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా ఖచ్చితమైన, విశ్వసనీయమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని తెలిపారు. మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు పలు కీలక సూచనలు అందించారు. మాస్టర్ ట్రైనర్లు అందించే మార్గదర్శకాలను పూర్తిగా అర్థం చేసుకుని, తమ పరిధిలోని మండలాలు, మున్సిపాలిటీల్లో పనిచేసే సిబ్బందికి క్షేత్రస్థాయిలో సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గృహం నుండి సమాచారాన్ని సేకరిస్తూ వ్యక్తుల ఫోన్ నెంబర్లు సహా వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని ఆదేశించారు. నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. డేటా సేకరణలో ఎటువంటి పొరపాట్లకు తావీయకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. నీరు, పారిశుద్ధ్యం, ఎల్పీజీ వంటి ప్రాథమిక సౌకర్యాలతో పాటు సమాజంలో జరుగుతున్న మార్పులను అర్థం చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కుటుంబాల్లో వినియోగించే ప్రధాన ధాన్యాలు, ఆహారపు అలవాట్లు, ఆహార భద్రత వంటి అంశాలపై కూడా సమాచారం సేకరించాలని తెలిపారు. అలాగే మరుగుదొడ్ల లభ్యత, మురుగునీటి పారుదల వ్యవస్థలు, స్నాన సౌకర్యాలు వంటి పారిశుద్ధ్యానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియను సమిష్టిగా సమన్వయంతో, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, అదనపు మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ తాతబాబు, మాస్టర్ ట్రైనర్లు, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# కోసిగి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం



**కర్నూలు నంది పత్రిక....** కోసిగి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రైతులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం సబ్ రిజిస్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సబ్ రిజిస్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు ఏ సమస్యలు ఉన్న దానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయం వెళ్లి మీకు ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి సంబంధించిన ప్రభుత్వ సమస్య గురించి తెలుసుకునేందుకు ప్రభుత్వం సమాచార హక్కు చట్టం ప్రవేశపెట్టిందని దానిని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు షఫీ భాష, లక్ష్మీనారాయణ రెడ్డి, అటెండర్ చక్రధర్ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎసి వాటర్ పడడంపై గొడవ

### అన్నా చెల్లెళ్లపై తండ్రీకొడుకుల దాడి

### బ్లేడ్‌తో దాడిచేయడంతో గాయాలు..ఆస్పత్రికి తరలింపు

చిన్న విషయాలకే ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్న ఘటనలు ఎన్నో చూశాం. కూర్చుని మాట్లాడుకోవాల్సిన విషయాల్లో కూడా కత్తులు, రాడ్లతో దాడులకు తెగబడుతున్నారు.ఈ ఘటనల్లో కొందరు గాయాలపాలై బయటపడుతుండగా.. మరికొందరు ఏకంగా ప్రాణాలే కోల్పోతున్న పరిస్థితి. కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఏసీ వాటర్ విషయంపై తలెత్తిన చిన్న వివాదం.. దాడిగా మారి.. ఇద్దరిని తీవ్ర గాయాలపాలయ్యేలా చేసింది. జగ్గంపేట మండలం నెహ్రూ కాలనీలో ఓ ఇంటి వాకిలిలో ఏసీ నుంచి వచ్చే వాటర్ పడుతుందన్న కారణంగా పక్కంటి మహిళ, ఆమె అన్నపై తండ్రీకొడుకులు దారుణాని కి పాల్పడ్డారు. అన్నాచెల్లెలిపై బ్లేడ్‌తో దాడి చేయడంతో వారు గాయపడ్డారు. మొదట ఈ వివాదం చిన్నగా మొదలైనప్పటికీ తరువాత చిలికి చిలికి గాలివానగా మారింది. ఆగ్రహంతో తండ్రీకొడుకులు కలిసి పక్కంటి మహిళ, ఆమె అన్నపై బ్లేడ్‌తో విచాక్షణారహితంగా దాడి చేశారు. ఇద్దరికీ తీవ్ర గాయాలవడంతో వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరికీ వైద్యులు చికిత్స అందజేస్తున్నారు.

# జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మరింత మెరుగైన సేవలను అందించగలరు :





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 10నంది పత్రిక** జిల్లాలోని జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో, భీమవరం లైన్స్ క్లబ్ మరియు ఒమిక్స్ లేబరేటరీల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులు తమ వృత్తిపరంగా ఎల్లప్పుడూ బిజీగా ఉండటం వల్ల వారి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే పాత్రికేయులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుంది అన్నారు. అందువల్ల ప్రతి జర్నలిస్టు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, షుగర్ పరీక్షలు తదితర మొత్తం 25 రకాల వైద్య పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. పరీక్షల అనంతరం నిపుణులైన వైద్యులు పాల్గొన్న వారికి వ్యక్తిగతంగా ఆరోగ్య సలహాలు అందజేస్తారు. రక్త పరీక్షల ద్వారా ఏవైనా సమస్యలు గుర్తించినట్లయితే, అవసరమైన తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు సూచనలు కూడా ఇవ్వబడతాయని కలెక్టర్ తెలిపారు. జర్నలిస్టులు తమ వృత్తి బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను కూడా దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఇటువంటి ఆరోగ్య శిబిరాల ద్వారా చాలా సార్లు తెలియని వ్యాధులు ముందుగానే గుర్తించబడతాయని, ఇది భవిష్యత్తులో పెద్ద సమస్యలను నివారించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఇటీవల వీఆర్వోలు, వీఆర్ఏలకు కూడా ఇటువంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. లైన్స్ క్లబ్ స్టేట్ చైర్మన్ సిహెచ్ కృష్ణంరాజు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ద్వారా ప్రజోపయోగమైన ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా నేడు జర్నలిస్టులకు కూడా మా వంతుగా వైద్యులను ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒమిక్స్ నెక్స్ట్ జెన్ లేబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ కొమ్ముల మురళీకృష్ణ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా ఈరోజు సుమారు 25 పరీక్షలను ఉచితంగా నేడు చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరింత సహకారాన్ని అందించడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఉచిత వైద్య పరీక్షల అనంతరం, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. తొలుత వైద్య పరీక్షల్లో నిర్వహించుకున్న జర్నలిస్టులకు వివిధ విభాగాలకు చెందిన వైద్యనిపుణులు పరిశీలించి తగు వైద్య సలహాలు, సూచనలు, ఉచిత మందులను అందజేశారు. ఉచిత వైద్య శిబిర నిర్వహణలో సేవలందించిన వైద్యులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేసి వైద్య శిబిరం నిర్వాహకులను, వైద్యులను శాలువా, మెమంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, డిఎంహెచ్ఓ డా. జి.గీతాభాయి, డీసీఎచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, డిపిఆర్ఓ తలుపుల నాగేశ్వరరావు, లైన్స్ క్లబ్ స్టేట్ చైర్మన్ లైన్ సిహెచ్.కృష్ణంరాజు, ఒమిక్స్ నెక్స్ట జెన్ లేబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ కొమ్ముల మురళీకృష్ణ, భీమవరం ఫెమినా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్, జనరల్ మెడిసిన్ డాక్టర్ బి.ఐశ్వర్య, ఆర్థోపెడిక్ డాక్టర్ రఘువీరా, డెర్మటాలజీ డాక్టర్ ప్రియాంక డాక్టర్ సూర్య లలిత, ఆప్తమాలజీ డాక్టర్ శ్వేత, పీడియాట్రిక్ డాక్టర్ శ్రీవిద్య, గైనకాలజిస్ట్ డాక్టర్ శిల్ప, డాక్టర్ స్రవంతి, డాక్టర్ నిరూపమ, డెంటిస్ట్ డాక్టర్ ప్రియాంక, జనరల్ సర్జన్ డాక్టర్ గోపీనాథ్, గ్యాస్ట్రోఎంటరాలజీ డాక్టర్ విజయనంద్, న్యూరాలజీ డాక్టర్ కిరణ్, ఈ ఎన్ టి డాక్టర్ వినయ్ కుమార్, పథాలజీ డాక్టర్ శ్వేతలైన్స్ క్లబ్ అధ్యక్షుడు బండ రాంబాబు, కార్యదర్శి అల్లు తులసి ప్రసాద్, కె.విజయ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# సహజ- సేంద్రియ ఉత్పత్తులు అమ్మకాలను పెంచి, మన ఆరోగ్యాలను కాపాడుకుందాము.

**సేంద్రియ విధానంలో సాగుచేసిన ఉత్పత్తులకు బ్రాండింగు ఇమేజీ మరింత పెంచి రైతులకు బాసటగా నిలవాలి.**

**ప్యాకింగు, లేబులింగు, బ్రాండింగు, సర్టిఫికేషన్ పై పూర్తి అవగాహన ఉంటే రైతులకు పుష్కలంగా లాభాలు.**

**రైతులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

**ఏలూరుబ్యూరో చీఫ్ , ఏప్రియల్ 10:నంది పత్రిక** ఏలూరు జిల్లా సహజ మరియు సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు ప్యాకింగు, బ్రాడింగు, లేబులింగు మరియు సర్టిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ నూటికినూరుశాతం అవగాహన కల్పించి, జిల్లా రైతు సంపదను మార్కెటింగు పెంచేలా సమష్టిగా కృషి చెద్దామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పిలుపు నిచ్చారు. స్థానిక జిల్లా కలెక్టరేటు లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం ఏలూరు జిల్లాలో సహజ మరియు సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు ప్యాకింగు, బ్రాడింగు, లేబులింగు మరియు సర్టిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దిశానిర్దేశం చేశారు. సహజ మరియు సేంద్రియ వ్యవసాయ కొన్ని ఉత్పత్తులను నిశితంగా పరిశీలించి, రుచులను చూసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కొన్ని వస్తువులను కొనుగోలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన ధర లభించేందుకు ఫుడ్ ప్రాసెసింగు యూనిట్ల ద్వారా సాధ్యమని అన్నారు. సేంద్రియ విధానంలో సాగు చేసిన ఉత్పత్తులకు బ్రాండింగు ఇమేజీ మరింత పెంచి రైతులకు బాసటగా నిలిచి, మన ఆరోగ్యాలను కాపాడుకుందామని అన్నారు. ఈ నెల 18వ తేదీ గాని 19వ తేదీగాని ఒక తేదీని ఖరారు చేసి ఏలూరులో రైతు సంపద ఉత్పత్తులు 200 మంది రైతులతో 250 వివిధ రకాలు వస్తువులు ప్రదర్శనతో ఒక మేళా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఏలూరు డిసిఎంఎస్ కార్యాలయ ప్రాంగణంలో ఏలూరు రైతుసంపద అమ్మకాలకు ఒక షాపు కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్యాకింగు, లేబులింగు, బ్రాండింగు, సర్టిఫికేషన్ పై పూర్తి అవగాహన ఉంటే రైతులకు అమ్మకాలు పెరిగి పుష్కలంగా అధిక లాభాలు వస్తాయని అన్నారు. కథలు చెప్పేకన్నా మంచి ఉత్పత్తులు విజయగాథగా వీడియో తీసి పంపాలని, అందరికీ తెలిసేలా పబ్లిష్ చేసి అమ్మకాలను పెంచుతామని, రైతులు వ్యాపార అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలలో మంచి అవగాహన ఉందని, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకన్నా ఎక్కువ ధర లభిస్తున్నదన్నారు. ఏలూరు జిల్లా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలకు ఆన్లైన్ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే ఏలూరు జిల్లా ప్రజలు ఆన్లైన్ పోర్టలను పరిశీలించి కావలసిన వస్తువులను కొనుగోలు చేసుకోవాలని, నేను కూడా కావలసిన వస్తువులు కొనుగోలు చేసుకుంటున్నానని అన్నారు. జిల్లాలోని రైతులు సేంద్రియ ఉత్పత్తులైన వంటనూనె, కొబ్బరి నూనె, వంట దినుసులు, హోమ్ మేడ్ చాకొలేట్, బెల్లం ఉత్పత్తులు, ఆహార పొడులు, తదితర ఉత్పత్తులకు ఫుడ్ సేఫ్టీ అథారిటీ ద్వారా అనుమతి తీసుకునే విధానంపై రైతులకు అవగాహన కలిగించి, అనుమతులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం నుండి వెళ్ళే రైతులు తమ ఉత్పత్తులకు ఆన్లైన్ మార్కెటింగు సౌకర్యాలుపై స్పష్టమైన శిక్షణ పొంది పూర్తి అవగాహనతో వెళ్ళేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా వినియోగదారులకు నేరుగా రైతులు తమ ఉత్పత్తులు వినియోగించుకునేలా ఆన్లైన్ మార్కెటింగు ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్, తదితర సమావేశాలకు సహజ మరియు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ద్వారా తయారైన స్నాక్స్ ను కొనుగోలు చేసి ప్రోత్సహిస్తామని అన్నారు. ఏలూరు రైతు సంపద ఉత్పత్తులను దూర ప్రాంతాలకు పంపుటకు కార్గో బస్సులు, పారిల్స్ సర్వీసులు సులభతరం చెయ్యాలని ఆర్టీసీ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపి ఫుడ్ ప్రాసెసింగు జోనల్ మేనేజరు సి.హెచ్.సాయి శ్రీనివాసు, ఐఐపియం సెంటరు ఇంచార్చి డా.డి.నబీరసూల్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హబీభ్ భాషా, ఏపి యంఐపి పిడి డా.యస్. రామ్మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, డిసివో అరిమిల్లి శ్రీనివాసు, ఏపియస్ ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి యస్.కె.షబ్నమ్, మెప్మా పిడి యం.రాజబాబు, ఫుడ్ సహాయక కంట్రోలరు కె.వెంకటరత్నం, మండల వ్యవసాయ, ఉద్యానవన శాఖా అధికారులు, టెక్నికల్ బృందం సభ్యులు, డ్వాక్రా, మెప్మా, వెలుగు సూపర్వైజర్లు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారులు సంఘం సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## అకస్మికంగా పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) ఏప్రిల్ 10** కుప్పం నియోజకవర్గం లోని రామకుప్పం మండలం పోలీస్ స్టేషన్ ను చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం రామకుప్పం పోలీస్ స్టేషన్ లోని ప్రతి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది పనితీరు, కేసుల దర్యాప్తు, కేసుల డైరీ , క్రైమ్ రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీలో చిత్తూరు జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ డాక్టర్ తరుణ్ పహ్వా, కుప్పం డి.ఎస్.పి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధి, పార్టీ బలోపేతమే లక్ష్యం: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



**వెలుగోడు, ఏప్రిల్ 10 (నంది పత్రిక):** వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర రెడ్డి గ్రామాల అభివృద్ధి, తెలుగుదేశం పార్టీ బలోపేతం ప్రధాన లక్ష్యాలుగా ప్రకటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమఅభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేర్చడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులతో కలిసి జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలని అధికారులు, నాయకత్వం సమిష్టిగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి, అధికారులతో చర్చించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అనంతరం పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ స్థాయి ఎన్నికల వ్యూహాలపై నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు.

## గర్భవతులు ఆహారపు అలవాట్లు మార్చుకొని, పౌష్టికాహారం తీసుకోవాలి

**సిడిపిఓ తేజేశ్వరి**



**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్10, నంది పత్రిక** పిల్లలకు జంక్ ఫుడ్ మాన్పించాలని, ముఖ్యంగా గర్భవతులు తమ ఆహారపు అలవాట్లు మార్చుకొని పౌష్టికాహారం తీసుకోవాలని సిడిపిఓ తేజేశ్వరి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని చింతకొమ్మ దిన్నె అంగన్వాడీ కేంద్రములో ఐసిడిఎస్ రూరల్ సూపర్వైజర్ పార్వతి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు తాము గర్భవతిగా ఉన్నసమయంలోనే మంచి పౌష్టికాహారం తిసుకోవా లన్నారు. కడుపులో ఉన్న తమ బిడ్డతో ప్రతిరోజు మాట్లాడుతూ, పాటలు పాడుతూ బిడ్డకు పాటలు వినిపిస్తూ ఉంటే తమలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపా. అలాగే పిల్లలు అన్నం తినడం లేదని సెల్ ఫోన్లు చూపిస్తూ అన్నం పెట్టడం పిల్లలకెంతో ప్రమాదమని, పిల్లలకు సెల్లు చూపించడం మాన్పిచ్చి కథలు చెబుతూ పాటలు పాడుతూ అన్నం తినిపించడం చేయాలన్నారు. తల్లిదండ్రులు కూడా సెల్లు, టీవీలకు దూరంగా ఉండి తమ పిల్లల మంచి భవిష్యత్తుకు పునాది వేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి ఎం ఎల్ హెచ్ పి సల్మా, అంగన్వాడి కార్యకర్త శ్రీదేవి, ఆశ కార్యకర్త శశికళ పాల్గొన్నారు.

## జీఎస్టీ వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు,బ్యూరో చీఫ్ ఏప్రిల్, 10నంది పత్రిక :** జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, తదితరుల నుండి జిఎస్టి వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల నుండి జిఎస్టి వసూళ్లపై వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు తో కలిసి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ నుండి శుక్రవారం కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 220 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు ఆర్ డబ్ల్యూఎస్,, రహదారులు భవనాలు శాఖ, ఇరిగేషన్, గృహ నిర్మాణం , తదితర శాఖల ద్వారా నిర్మాణ పనులు చేపడుతూ సదరు కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయలు అందిస్తున్నామని, సదరు చెల్లింపులకు సంబంధించి జిఎస్టి పన్నుల వసూలు చేసేందుకు సంబంధిత పనుల నిధుల చెల్లింపుల వివరాలను వాణిజ్యపన్నుల శాఖల అధికారులకు వెంటనే సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్ల నుండి జిఎస్టి వసూళ్లకు సంబంధించి వివరాలను వాణిజ్య పన్నుల శాఖాధికారులకు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ, వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, ఇరిగేషన్పం, చాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ.ఎస్., ఆర్ అండ్ బి, , ఎస్ఈ లు దేవప్రకాష్, రమేష్, త్రినాధ్ బాబు, రాజా రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణలో
# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు





## అందరికీ తాగునీరు అందాలి
## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక.....** జిల్లాలో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో తాగునీరు,పారిశుధ్య మిషన్ సమావేశం మరియు తాగునీటి సమస్యలు, పారిశుధ్యం అంశాల పై అన్ని మండలాల ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరా మరియు పారిశుధ్య నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారుల మీద చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. కర్నూలు జిల్లాలో భూగర్భ జలాల మట్టం తగ్గిపోవడం, బోర్‌వెల్స్ తరచుగా పాడైపోవడం వల్ల త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. తుంగభద్ర డ్యామ్ నుండి జనవరి 20 వరకు నీటిని విడుదల చేయడం వల్ల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నింపుకున్నామని, మార్చి 20 వ తేదీ నుండి మళ్లీ నీటి విడుదల ప్రారంభమైనందున, ట్యాంకులను నింపుతున్నామని, ఆగస్టు చివరి వరకు నీటి కొరత ఉండదని భావిస్తున్నామన్నారు. నీటి వనరులు ఉన్నాయి, అయినా నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండి, గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాంతానికి సమానంగా నీటి సరఫరా జరగాలన్నారు. ఎక్కడైనా పక్షపాతం లేదా నిర్లక్ష్యం జరిగితే సహించబోనని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించి గ్రామాల్లో చెత్త కుప్పలు పేరుకుపోయాయని, క్రమం తప్పకుండా వాటిని పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించాలని కలెక్టర్ డిపిఒ ను ఆదేశించారు. అదే విధంగా తాను పర్యటన కు వెళ్ళిన సమయంలో కొన్ని చోట్ల చెత్త శుభ్రం చేస్తున్నట్లు, కొన్ని చోట్ల చెత్తను అలాగే వదిలేస్తున్నట్లు గమనించామని, అలాగే కొన్ని చోట్ల తాగు నీరు వృథా అవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఒకే ప్రాంతం నుండి తాగునీరు, పారిశుధ్య నిర్వహణకు సంబంధించి పత్రికల్లో ప్రతికూల వార్తలు రెండు మూడు సార్లు వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నిర్లక్ష్యం వహించే సిబ్బందికి మూడు ఇంక్రిమెంట్లు నిలిపివేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నీరు సరఫరా చేయడం లేదని ప్రతికూల వార్తలు రాకూడదన్నారు. అదే విధంగా లీకేజీ సమస్యలు కూడా ఉండకూడదన్నారు. పంచాయతీ, మున్సిపాలిటీ ప్రాథమిక బాధ్యత పారిశుధ్యం శుభ్రంగా ఉంచడం త్రాగునీరు సమస్యలు లేకుండా చూసుకోవడం అని, పై నుండి కింది స్థాయి సిబ్బంది వరకు ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిన్న తాను కోసిగి కి క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళిన సమయంలో ఒక మైనర్ అమ్మాయికి బాల్య వివాహం చేస్తున్నారని విషయం తెలిసి, ఆ పెళ్లిని ఆపగలిగానన్నారు. తహసీల్దార్, వీఆఓ, జఆఓ లు, వారి స్టాఫ్ ఏం చేస్తున్నారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు? బాల్య వివాహాలను ఆపాల్సిన బాధ్యత అందరి మీద ఉంటుందన్నారు.

నీటి సరఫరాలో వివక్ష చూపకూడదని, అందరికీ సమానంగా మరియు న్యాయంగా నీరు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక ఏరియాలో ఎక్కువ, మరొక ఏరియాలో తక్కువ నీరు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి ఒక్కరికీ సమానంగా నీరు ఇవ్వాలన్నారు. ఓహెచ్ఆర్ఎస్ ట్యాంక్ లపై క్లోరినేషన్ ఎప్పుడు చేశారు, బ్లీచింగ్ ఎప్పుడూ చేశారనే తేదీలు ఖచ్చితంగా రాయాలని, ఏమీ రాయకుండా ఖాళీగా ఉన్న బోర్డులు కనిపిస్తే, దీనికి బాధ్యులైన వారి మీద చర్యలు ఉంటాయన్నారు. మున్సిపల్ ఏరియాల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ సెగ్రిగేషన్ పనులు బాగానే జరుగుతున్నాయన్నారు. కానీ గ్రామీణ ప్రాంతాలకి వచ్చేసరికి తడి చెత్తను వర్మీ కంపోస్ట్‌గా చేయడం కనపడడం లేదన్నారు. ప్రతి ఒక్క ఆబోజ షెడ్ సరిగ్గా పనిచేసి వర్మీ కంపోస్ట్‌గా మార్చే పనులు జరగాలని డిపివో ను ఆదేశించారు. అనంతరం పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తలపై మండల వారీగా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పైప్లైన్ ల లీకేజీ లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా పరిషత్ సీఈఓ రమణా రెడ్డి, డిఎమ్హెచ్ఓ డా.కామేశ్వర రావు, ఐసిడిఎస్ పిడి విజయ, డిపిఓ భాస్కర్, డి ఆర్ డి ఎ పిడి రమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్!
# పానీయాల ఆఫర్!





**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 10:** పైన ఉన్న ఫోటోలు చూస్తే ఇదేదో పెళ్లి కార్యక్రమం లో జరుగుతున్న తంతు అనుకునేరు సుమా! అని మీరు అనుకుంటే పప్పులో కాలేసినట్లే! గ్యాస్ నిర్వాహకులు వినియోగదారులకు వినూతనమైన రీతిలో ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భారత్ గ్యాస్ వినియోగదారులూ! మీకో చక్కటి ఆఫర్! సుదూర ప్రాంతాల నుండి సిలిండర్ల కోసం వస్తున్నామన్న బెంగ వద్దు! అలసట అసలే వద్దు! సిలిండర్ కోసం వస్తున్న వారంతా చల్లని మజ్జిగ తాగి వెళ్ళండి! లేదా, మంచినీళ్లు తాగండి! అది కాకపోతే చల్లటి శీతల పానీయాలను ఇస్తున్నాం! తాగి చల్లగా ఇంటికి వెళ్ళండి! అంటూ వినియోగదారులను ఊరడిస్తున్నారు. గత నెల రోజుల క్రితం గ్యాస్ సంక్షోభం ఏర్పడడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావు. గ్రామాలలోకి గ్యాస్ వాహనం ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో వినియోగదారులు దిక్కుతోచని పరిస్థితుల్లో అయోమయానికి గురి అవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బండి ఆత్మకూర్ భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రాజంరెడ్డి మనోహర్ రెడ్డి వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నారు. గ్రామాలలో సిలిండర్ వాహనం వెళ్లకుండా గిడ్డంగిలోనే సిలిండర్లను నిరాటంకంగా పంపిణీ చేసే చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో ఎండ వేడిమి కారణంగా గ్యాస్ గోడౌన్ కు వచ్చి సిలిండర్లను తీసుకొని వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వినియోగదారులు వేసవి తాపం నుండి సేద తీరేందుకు గోడంలోనే చల్లని పానీయాలు మజ్జిగలను అందజేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం ఏడు వరకు వినియోగదారులకు అందుబాటులో ఉండి సిలిండర్లను సరఫరా చేస్తూ వినియోగదారులను పానీయాలతో చల్లబుచ్చుతున్నారు. నిర్వాహకులు బియ్యగారి షాబిర్, రఫీ, ఫిరోజ్, కాలూరి ప్రసాద్ తదితరులు పానీయాలను అందజేస్తూ వినియోగదారుల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు. వేసవికాలం పూర్తయ్యే వరకు శీతల పానీయాలను అందించాలని ఏజెన్సీ నిర్వాహకులు నిర్ణయించుకున్నారు.

# బండి ఆత్మకూరులో పిడి సూర్యనారాయణ



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 10:** జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ శుక్రవారం బండి ఆత్మకూరులో పర్యటించారు. రెండు రోజుల క్రితమే ఏ కోడూరు వెంగల రెడ్డి పేట గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించిన పీడీ, తిరిగి మరోసారి బండి ఆత్మకూరులో పర్యటించారు. గ్రామపంచాయతీలో జలధర జలహారతి కార్యక్రమం నందు చేపట్టబోయే పనులను ఇంజనీరింగ్ అసిస్టెంట్ మొబైల్ యాప్ లో ఏ విధంగా క్యాప్చర్ చేయాలి అన్న విషయాలను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను మేటు ఏ విధంగా ఎన్ ఎం ఎస్ అటెండెన్స్ పంపిస్తున్నారు అన్న విషయాలను కూడా పిడి వాకప్ చేశారు. శ్రామికులకు వేతనాలు సక్రమంగా పడుతున్నాయా అనే విషయాలను గురించి కూడా ఆయన శ్రామికులతో విచారించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మీ చైతన్య ఉపాధిహామీ ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే భూమా ప్రియకు కృతజ్ఞతలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్10,నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుగంగ ఆయకట్టు రబి కింద రైతన్నలకు సాగునీటిని అందిస్తామని గతంలో రైతు సోదరులకు ఇచ్చిన హామీమేరకు తెలుగు గంగ ఆయకట్టు ద్వారా రైతన్నలకు సాగునీరు అందించిన ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ కు సాగునీటి సంఘాల అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్లు, డిసిసి చైర్మన్లు, యమ రమణారెడ్డి, మర్రి పల్లె పాపిరెడ్డి, కృష్ణాపురం మాజీ సర్పంచ్ గోపిరెడ్డి శివారెడ్డి, రఘురాం రెడ్డి, ముత్యాలపాడు రమణారెడ్డి, ఆళ్లగడ్డ టిడిపి మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి లు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని దొరకొట్టాల గ్రామ సమీపంలోని 28వ బ్లాక్ వద్ద తెలుగు గంగ కాలువను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని తెలుగుగంగ ఆయకట్టు కింద రైతన్నలు పంటలు వేశారన్నారు. తెలుగంగ ఆయకట్టు కింద సాగునీరు ఇవ్వాలని రైతన్నలు ఎమ్మెల్యేను కోరగా వెంటనే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పందించి ప్రత్యేక చొరవ చూపి రైతు సోదరులకు సాగునిరందించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకేళ్లడం జరిగిందన్నారు. అనంతరం జల వనరుల శాఖ మంత్రితో మాట్లాడి అధికారులను సమన్వయం చేసుకొని తెలుగు గంగ కాలువ కింద చివరి ఆయకట్టు వరకు సమృద్ధిగా రైతు సోదరులకు నీరు అందించడం జరిగిందన్నారు. మండు వేసవిలో సైతం కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ రత్నరాజు, ఏఈ మోహనరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ రామచంద్ర, జయ చంద్రారెడ్డిలు, తెలుగు గంగ, కెనాల్ లస్కర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నాయకుని కోల్పోయాం... భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి



**ఆళ్లగడ్డ (చాగలమర్రి) ఏప్రిల్ 10నంది పత్రిక** చిన్న వంగలి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు , అడ్వకేట్ గురు శేఖర్ రెడ్డి తండ్రి తిరుపాల్ రెడ్డి(82) ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటు అని ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి భూమా యువసేన నాయకుడు భూమా జగత్ విఖ్యాతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చాగలమర్రి మండలంలోని చిన్న వంగలి గ్రామానికి చేరుకుని మృతి చెందిన నాయకునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. భూమా కుటుంబం ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా తిరుపాల్ రెడ్డి భూమా కుటుంబం వెంటే ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహించేవారని , అటువంటి నాయకుని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఈయన వెంట భూమా యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జనగణనపై శిక్షణ తరగతులు



**జూపాడుబంగ్లా : మార్చి: 10: (నంది పత్రిక)** జనగణపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఎంపీడీవో గోపికృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జనగణ-2027 కు సంబంధించి రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ డేటా సేకరణలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని చెప్పారు. వయసు విద్యార్హత వృత్తి సామాజిక వర్గం మౌలిక వసతుల వివరాలు ఉంటే అంశాలలో ఇటువంటి పొరపాట్లు జరగకుండా ఖచ్చితమైన సమాచారం మాత్రమే నమోదు చేయాలని చెప్పారు. ఎన్యూమరేటర్లు మరియు సూపర్ వైజర్లుకు సూచించారు. మొత్తం 41 మంది ఎనిమిరేటర్లు మరియు సూపర్వైజర్లు రెండో శిక్షణ తో పాటు నూూ టెస్టు యాప్ ను ఫీల్డ్ ట్రైనర్లు ద్వారా అందరూ ఎనిమిరేటర్లు మరియు సూపర్వైజర్ల కు మొబైల్ లో ఇన్సస్టాల్ చేయిండమైనదని తహశీల్దారు చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. టెస్టింగ్ కొరకు క్రియేట్ చేసిన యూజర్ ఐ.డీ ద్వారా మూడో రోజున టెస్టు యాప్ లో యాదృచ్ఛికంగా కొన్ని ఇళ్ల ను క్షేత్రస్థాయిలో గణన చేపించాలనీ మండల గణాంక అధికారి ఏ.యస్.ఓ హనుమంతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.టీలు సత్యదీప్, నాగన్న మరియు పగిడ్యాల ఏ.యస్.ఓ ఎల్లాగౌడ్ లు, పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**నందికొట్కూరు ఏప్రిల్ 10, (నంది పత్రిక ) :** ప్రజలు ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నందికొట్కూరు సబ్ రిజిస్ట్రార్ డి మౌళా అన్నారు. నందికొట్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం కార్యాలయానికి వచ్చిన ప్రజలకు సబ్ రిజిస్ట్రార్ సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న డిజిటల్ విధానం వల్ల దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదన్నారు. మన ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ లో అన్ని ముఖ్యమైన సేవలను డిజిటల్ విధానంలో అందుబాటులోకి తెచ్చిందన్నారు. డిజిటల్ సేవలన్ని కూడా ఆన్లైన్ స్లాట్ బుకింగ్, అనుకూలమైన సమయం ఎంపిక, హిందూ ప్రత్యేక వివాహాలు నమోదు, రిజిస్ట్రేషన్ ఫీజ్ గణన, ఆస్తి విలువలను ముందుగానే తెలుసుకునే వెసులుబాటు వంటివి డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రజలు ఈ డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ మంజుల,జూనియర్ అసిస్టెంట్ లు ప్రసాద్, మౌలాలి, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్లు , ప్రజలు పాల్గొన్నారు.



## రేపు తిమ్మాపురం మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష

**మహానంది ఏప్రిల్ 10 (నంది పత్రిక):-** ఈ నెల 12వ తేదీన జరగనున్న తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్షకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ప్రవేశ పరీక్ష నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు కనీసం ఒక గంట ముందుగానే, అంటే ఉదయం 9.00 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్ నుండి వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పాఠశాల పరిసరాల నందు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.



# న్యాయ శాఖ పటిష్టత కోసం చర్యలు





## పబ్లిక్ లిటిగేషన్ పాలసీ- పై మంత్రి వర్గ ఉపసంఘం భేటి

**అమరావతి, ఏప్రిల్ 10 . (నంది పత్రిక ):** రాష్ట్రంలో న్యాయ శాఖ పటిష్టత కోసం ప్రణాళికబద్ద చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ చేపట్టినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా వ్యాజ్య విధానం (ఏపీ స్టేట్ పబ్లిక్ లిటిగేషన్ పాలసీ ) ను పరిశీలించడానికి ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం శుక్రవారం భేటీ అయింది. వెలగపూడి సచివాలయం లో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు న్యాయశాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. న్యాయ శాఖ లోతప్పనిసరి వ్యాజ్యాలను తగ్గించడం, సకాలంలో ప్రభావవంతమైన వివాద పరిష్కారాన్ని నిర్ధారించడం,పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మంత్రివర్గ ఉప సంఘం ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా వ్యాజ్య విధానం పై పలు నిర్ణయాలను రూపొందించడంలో భాగంగా మంత్రులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు. అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించడానికి, కేసుల పరిష్కార వేగవంతానికి, పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, పరిపాలనా స్థాయిలో వివిధ పద్ధతులను సమీక్షించి మంత్రుల సంఘం సూచనలు చేస్తుందని మంత్రి తెలిపారు.ముందస్తు కేసు నిర్వహణ ద్వారా అప్పీళ్లను న్యాయంగా దాఖలు చేయడానికి, విధానపరమైన జాప్యాలను తొలగించడానికి చర్యలను కూడా మంత్రుల సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని సమీక్షించడం, ప్రోత్సహించడం,లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం తదితర అంశాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. న్యాయశాఖ ను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలలో ఇప్పటికే అమల్లో ఉన్న లిటిగేషన్ పాలసీని పరిశీలించి, అక్కడ చేపట్టిన చర్యలు, సంస్కరణలు, ఇతర అంశాలను కూలంకషంగా పరిశీలించి, మన రాష్ట్రంలో లిటిగేషన్ పాలసీని పటిష్టంగా అమలు చేయాలని మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో పాల్గొన్న మంత్రులు ఫరూక్, అనిత, సత్య కుమార్ లు సూచించారు. ఈ సమావేశంలో న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన



**మంత్రాలయం , న్యూస్ :-** మండల కేంద్రమైన మంత్రాలయం లోని అంగన్వాడీ సెంటర్-1లో 8 వ పోషణ పక్వాడలో భాగంగా బాలింతలకు , గర్భవతులకు పౌష్టికాహారం పై సూపర్వైజర్ సుమిత్రమ్మ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ,అలాగే పిల్లలకు జంక్ ఫుడ్ బదులుగా ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలనే తినిపించాలన్నారు. పిల్లలు మొదటి , రెండు సంవత్సరాలు చాలా కీలకమని 1000 రోజులు పిల్లలకు పౌష్టికాహారంతో కూడినటువంటి ఆహారాన్ని తినిపించడం వల్ల వారీ మెదుడు అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సంరక్షణ కార్యదర్శి విజయ కుమారి అంగన్వాడీ టీచర్లు భీమేశ్వరి ,కళ్యాణి పాల్గొన్నారు

## తిమ్మాపూరం గ్రామంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**మంత్రాలయం , న్యూస్ :-** మంత్రాలయం మండల పరిధిలోని వి . తిమ్మాపురం గ్రామంలో టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు తిమ్మాపురం గ్రామం నుండి గ్రామ దేవత రామమ్మ గుడి వరకు కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు గ్రామ టిడిపి నాయకులు టి. కేశవన్న , టీ కిష్టప్ప , టి. దేవేంద్ర బి రాజు ఎండి రాగప్ప ఏసేపు శుక్రవారం తెలిపారు.

# అన్నదాతకు అన్యాయం చేస్తే సహించేది లేదు!

### నేడు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో సిపిఐ, రైతు సంఘం నేతల చర్చలు

### రాంకో ముట్టడి తాత్కాలిక వాయిదా.. న్యాయం జరగకుంటే ఉద్యమం ఉధృతం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హెచ్చరిక



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 10 . (నంది పత్రిక ):** భూమిని నమ్ముకున్న రైతును వంచిస్తూ, కాలుష్యంతో పంటలను నాశనం చేస్తున్న రాంకో సిమెంట్ యాజమాన్యంపై రాజీలేని పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ. సుబ్బారెడ్డి, జి. సోమన్నలు స్పష్టం చేశారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 10న చేపట్టదలచిన రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా ఎస్పీల హామీ మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 11న (శనివారం) సిపిఐ, రైతు సంఘం నాయకులతో చర్చలు జరిపేందుకు మంత్రి ఆహ్వానించారని, ఈ చర్చల్లో రైతులకు న్యాయమైన పరిష్కారం లభించని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

రాంకో ఫ్యాక్టరీ స్థాపన సమయంలో భూములిచ్చిన రైతులకు 'ఇంటికో ఉద్యోగం' ఇస్తామని నమ్మబలికిన యాజమాన్యం, నేడు స్థానిక యువతను విస్మరించడం దారుణమని నేతలు మండిపడ్డారు. గతంలో ప్రిజం సిమెంట్ పేరుతో సేకరించిన 29 వేల ఎకరాల భూములను ఫ్యాక్టరీ అవసరాల కోసం తీసుకొని, నేడు రాంకో యాజమాన్యం రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకోవడం అక్రమమన్నారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న విషతుల్యమైన కాలుష్యం వల్ల కొలిమిగుండ్ల ప్రాంతంలో వేరుశనగ, బత్తాయి, మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి వెలువడే విష వాయువులను పీల్చి స్థానిక ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. "దేశానికి వెన్నెముక అయిన రైతు కన్నా.. పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న కార్పొరేట్ శక్తులే పోలీసులకు ముఖ్యమైపోయారా?" అని వారు సూటిగా ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై సెక్షన్ 30 పేరుతో ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే సమస్యపై రైతులకు రూ. 75 వేల పరిహారం ఇప్పించిన నేటి మంత్రి, ఇప్పుడు అధికారంలో ఉండి కూడా న్యాయం చేయడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యస్. బాబా ఫకృద్దీన్, రైతు సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, నాయకులు మురళీధర్, సంజీవులు, జి. లక్ష్మీదేవి, డి. శ్రీనివాసులు, ధనుంజయ్, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు. పోరాటానికి సహకరించిన కొలిమిగుండ్ల ప్రజలకు, రైతులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు.

## పాడి పరిశ్రమ ద్వారా రైతుల అభివృద్ధి.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 10 (నంది పత్రిక):** పాడి పరిశ్రమ ద్వారా రైతులు అభివృద్ధి చెందుతారని హెరిటేజ్ సంస్థ రీజినల్ హెడ్ నాగప్పరావు, ఏరియా మేనేజర్ నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ముత్తలూరు గ్రామంలో పాడి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పరిశ్రమ వ్యవసాయానికి ప్రత్యామ్నాయ రంగం అని వివరించారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం లో నష్టాలు చవిచూసిన వారు పాడి పరిశ్రమ ద్వారా లాభాలు ఆర్జిస్తున్నారని అన్నారు. రైతుకు నేరుగా ఖాతాల్లో వారి సొమ్మును చేరేలా చేస్తున్నామని దీని వలన దళారి వ్యవస్థ ను రూపుమాపడానికి హెరిటేజ్ సంస్థ చిత్తశుద్ధితో ఉందన్నారు. అనంతరం ముత్తలూరు గ్రామం లోని హెచ్పిసి సెంటరు హెరిటేజ్ సంస్థకు పాలను పంపిస్తున్న రైతులలో అధిక ఉత్పత్తి చేసిన రైతులు పాపయ్య , ఆది నరసింహుడు, సుబ్రమణ్యం లకు మెమెంటో అందచేసి సన్మానించారు. ప్రస్తుతం మార్కెట్లో ప్రభుత్వ డెయిరీ ల ఇచ్చే ధరతో పోలిస్తే హెరిటేజ్ సంస్థ 8 రూ.. అధికంగ ఇస్తుందన్నారు . పాల ఉత్పత్తి చేస్తున్న రైతులు విరివిగా దానా, కాల్షియం వంటివి వాడటమే కాకుండా సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు, చికిత్స అందించాలి అనే విషయాలను వివరించారు. ఈ సందర్భం గా హెరిటేజ్ సంస్థ అధికారులను పాడిపరిశ్రమ రైతులు ధన్యవాదములు తెలియచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్లిఖార్జున రావు బనగానపల్లె, మేనేజర్, శివారెడ్డి అయ్యలూరు మెట్ట మేనేజర్, ముత్తలూరు గ్రామం పాడిపరిశ్రమ రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి పరీక్ష

### ప్రిన్సిపాల్ అశోక్ నాయక్



**మంత్రాలయం న్యూస్ :** మండల పరిధిలోని రచ్చుమర్రి ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 2026, 2027 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశానికి, ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు రచ్చుమర్రి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ నాయక్ తెలిపారు. ఏప్రిల్ 12 వ తేదీ ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 112 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. విద్యార్థులు ఆదివారం ఉదయం 9 గంటలకు పాఠశాలకు చేరుకోవాలని,విద్యార్థులు వచ్చేటప్పుడు పరీక్షకు అవసరమైన పెన్నులు,ప్యాడు, హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని ప్రిన్సిపల్ అశోక్ నాయక్ తెలిపారు.

## కేజీబీవీల్లో ప్రవేశాలకు మరోసారి గడువు పెంపు.

### దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేది: ఏప్రిల్ 20

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 10 (నంది పత్రిక):** రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో 2026 27 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 20 వరకు గడువు పెంచుతున్నట్లు సమగ్రశిక్ష ఎస్పీడీ శ్రీ బి.శ్రీనివాసరావు ఐ.ఏ.ఎస్., గారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపినట్లు కస్తూరిబా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి తెలిపారు. ఆమె మాట్లాడుతూశుక్రవారంతో (ఏప్రిల్ 10) దరఖాస్తుల స్వీకరణ ముగియగా, విద్యార్థుల, విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేయనివాళ్లు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. అన్ని కేజీబీవీల్లో అన్ని తరగతులకు సంబంధించి 32079 సీట్లు కేటాయించగా, శుక్రవారం నాటికి 69,362 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కేజీబీవీల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న నాణ్యమైన విద్యను దృష్టిలో పెట్టుకుని దరఖాస్తులు అధిక సంఖ్యలో వెల్లువెత్తున్నాయని తెలిపారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ ( బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి.ఎల్ బాలికలు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణిస్తున్నట్లు తెలిపారు. వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు పొందగలరు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుంది. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చు. ఏవైనా సమస్యలు, సందేహాలకు 7993329115, 70750 39990 నంబర్లు పని వేళల్లో సంప్రదించాలని కోరారు.

## హరివంశ్ నారాయణ సింగ్ కు మరో ఛాన్స్

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ కొనసాగే అవకాశముంది. అనుభవజ్ఞుడైన నాయకుడిగా, నిష్పక్షపాతంగా సభను నడిపించే సమర్థత కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. భారత పార్లమెంట్ ఎగువసభలో అత్యంత హుందాతనం గల నేతగా పేరుగాంచిన హరివంశ్.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగబోతున్నారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 ప్రకారం.. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేసిన 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. హరివంశ్ తనకున్న సుదీర్ఘ జర్నలిజం అనుభవం, సామాజిక స్పృహతో ఈ కోటాలో ఎంపికయ్యారు. బిహార్ నుంచి జేడీయూ తరపున ఎన్నికైన ఆయన సభ్యత్వ కాలం ఏప్రిల్ 9వ తేదీన ముగిసింది. సాధారణంగా పార్టీ కోటాలో సభ్యత్వం ముగిసిన తర్వాత తిరిగి పార్టీ టికెట్‌పైనే వస్తుంటారు.

## మాతా శిశు అభివృద్ధికి పౌష్టికాహారం అవసరం..

### కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ .. భాగ్యలక్ష్మి

**చాగలమర్రిప్రతినిధి ఏప్రిల్ 10నంది పత్రిక** మాతా శిశు సంరక్షణ, వారి అభివృద్ధికి పౌష్టిక ఆహారం తప్పక అవసరమని మల్లె వేముల గ్రామం హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మండల సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్నపిల్లలకు మొబైల్ దూరంగా ఉంచాలన్నారు. పిల్లల మానసిక శారీరక పరిపక్వత కోసం చెడు ప్రభావం చూపే వాటిని దూరంగా ఉంచాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలన్నారు. జంక్ ఫుడ్స్ కు బదులుగా శనగలు, పప్పులు, వేరుశెనగ విత్తనాలు, చిరుధాన్యాల పాప్ కార్న్, పండ్లు వినియోగించాలన్నారు. వ్యాధి నిరోధక శక్తి కొరకు కావాల్సిన వాటిని పిల్లలకు అందించాలన్నారు. ఇంకా బయట, ఆడుకునేందుకు అవకాశం ఇస్తే మానసికంగా శారీరకంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఎక్కువ సమయాన్ని చిన్న పిల్లలతో గడిపితే వారి మానసిక పరిపక్వత పెంపొందించబడుతుంది అన్నారు. గర్భవతులు బాలింతలు, చంటి బిడ్డ తల్లులు ఆరోగ్య కార్యకర్తలు అందించే టీకాలను తప్పకుండా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు, పూర్వ ప్రాథమిక విద్యార్థులు, చిన్నారులు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ సీపీ నేత వై. సీతారామిరెడ్డి జన్మదిన వేడుకలు

**మంత్రాలయం , న్యూస్ :-** మండల కేంద్రమైన మంత్రాలయం లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ నిర్వహకులు పత్తికొండ అసెంబ్లీ పరిశీలకులు సీనియర్ నేత వై. సీతారామిరెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్సార్ సీపీ మండలాధక్ష్యులు భీంరెడ్డి ,ఉపాధ్యక్షులు తెల్లబండ్ల భీమయ్య అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా రాఘవేంద్ర కూడలిలో వైఎస్సార్ సీపీ నాయకులు , రాంపురం రెడ్డి సోదరులు అభిమానులు మధ్య కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మిగనూరులోని భీమ నిలయం లో వై.సీతారామిరెడ్డి కి మండలాధక్ష్యులు భీంరెడ్డి , ఉపాధ్యక్షులు భీమయ్య ,మాజీ ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ శాలువా కప్పి ,పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వారితో పాటు ఎంపిటిసి వెంకటేష్ శెట్టి , వైఎస్ నాయకులు కురువ మల్లికార్జున , వికేసి రఘు , దామోదర గుప్త , శివ , బాస్కర్ , పేగులు రాము , తదితరులు ఆయన శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.



# సమతుల్య ఎరువుల వాడకం మంచిది..
## మండల వ్యవసాయ శాఖ అధికారి..



**చాగలమర్రి ప్రతినిధి ఏప్రిల్ 10నంది పత్రిక** అధిక రసాయనిక ఎరువుల కంటే సమతుల్య ఎరువుల వాడకం మంచిదని మండల వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ అన్నారు. శుక్రవారం ముత్యాలపాడు గ్రామంలో' ధర్తీ మాత బచావో' కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక రసాయనిక ఎరువుల వాడకం వలన కలిగే నష్టాల గురించి రైతులకు తెలియజేశారు. ఖరీఫ్ సీజన్ లో వాతావరణ పరిస్థితులు మార్పు చెందే అవకాశం ఉందన్నారు. సాధారణ కంటే అధిక వేడి, కరువు వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఋతుపవనాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. సాగునీటి కొరత ఏర్పడి సాగునీటి లభ్యత తక్కువగా అందుతుందన్నారు. వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల పై ఆధారపడకుండా పీఎం డిఎస్ పద్ధతిలో విత్తనాలను గుళికలుగా చేసి తొలకరి వర్షాలు రాకముందే విత్తనాలు చల్లుకోవడం వలన తక్కువ వర్షంతో కూడా మంచి దిగుబడి సాధించవచ్చు అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా ఘనజీవామృతం, ద్రవ జీవామృతం ద్వారా నాణ్యమైన దిగుబడి సాధించవచ్చన్నారు. రాబోవు ఎల్ నినో వర్ష భావ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తమ పంట సరళిని మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, జయరాం రెడ్డి, నరేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి భరించలేక బాలిక ఆత్మహత్య

**జూపాడుబంగ్లా :మార్చి :10: (నంది పత్రిక)** మండల పరిధిలోనితంగడంచ గ్రామానికి చెందిన మెండొల్ల మమత, వయస్సు 17 సంవత్సరాలు, తండ్రి: లేట్ వీ మధు, ప్రతినెలలో నెలసరి సమయంలో మెండొల్ల మమత తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ, తన కడుపునొప్పి భరించడానికన్న చనిపోయేది మేలని తన కుటుంబ సభ్యులతో బాధపడుతూ ఉండేది, నిన్నటి దినం అనగా 09.04.2026 తేదీన సాయంత్రం సుమారు 03:00 గంటలపుడు, మమత తల్లి మిగితా ఇద్దరు కూతుర్లు, కొడుకుతో పాటు తమ సొంత పొలానికి మొక్కజొన్న కంకులను ఏరడానికి వెళ్ళగా, మమత జేజి అయిన లక్ష్మీదేవి గ్రామంలోనే ఉన్న తన బంధువు యలమలమ్మ ఇంటికి మాట్లాడానికి వెళ్ళగా, సాయంత్రం సుమారు 06:30 గంటలపుడు ఇంటిలో ఎవరూ లేని సమయంలో మమత చీర తో ఫ్యాన్ కు ఉరి వేసుకుని వేలాడుతుండగా దాయదుల సాయంతో మమత ను మోటార్ సైకిల్ పై నందికొట్కూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్ళగా అక్కడి డాక్టర్ లు, మమత ను పరీక్షించి చనిపోయినదని చెప్పినారని, నెలసరి వచ్చిన ప్రతిసారి తీవ్రమైన కడుపు నొప్పి వస్తుందనే భయంతో జీవితం పై విరక్తి చెంది చనిపోవాలనే ఉద్దేశ్యంతో ఇంటిలో ఎవరు లేని సమయంలో చీర తో ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయినదని మృతురాలు తల్లి వెంకటేశ్వరి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూపాడుబంగ్లా పోలీస్ తెలిపినారు.

# ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షిస్తాం
## కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత



**కడప ప్రతినిధి ఏప్రిల్10 నంది పత్రిక** కడప జిల్లా ఖాజీపేటలో విద్యార్థిని బలిగొన్న ప్రేమోన్మాది ఘాతుకంపై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎంతో భవిష్యత్తు కలిగిన యువతి హత్యకు గురికావడం మనస్సును కలిచి వేస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. నిందితుడు ఎంతటివాడైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు, బాలికలపై పట్ల ఉన్మాదిలా వ్యవహరిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇన్చార్జి మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. పెళ్లి చేసుకోవాలంటూ, యువతి ఇంటికి వెళ్లి గొంతు కోయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. విచక్షణ మరిచి, ఎంతో భవిష్యత్తు కలిగిన యువతిని బలి కొనడం దారుణమన్నారు. నిందితుడు వెంకటేష్ క్షమించరాని నేరం చేశాడన్నారు. ప్రేమోన్మాదికి చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. యువతి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసిన మంత్రి సవిత, అండగా ఉంటామన్నారు. భవిష్యత్తులో మరెవరూ మహిళలు, బాలికల వైపు కన్నెత్తు చూడకుండా ఉండేలా చట్టపరంగా నిందితుడిని శిక్షిస్తామన్నారు. మహిళల పట్ల సైకోల్లా ప్రవర్తిస్తే వారికి అదే చివరి రోజని హెచ్చరించారు. యువత బాధ్యతతో మెలుగుతూ, డ్రగ్స్ కు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మగ బిడ్డల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పుడూ వారిపై ఓ కన్నేసి ఉంచాలని అన్నారు. నైతిక విలువలతో కూడిన జీవనం సాగించేలా చూడాలని మంత్రి సవిత సూచించారు.

# లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు..

తెలంగాణలో మావోయిస్టుల కార్యకలాపాలు క్రమంగా తగ్గుముఖం పడుతుండగా, తాజాగా భారీ సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో మొత్తం 42 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను వదిలి ఈరోజు జనజీవన స్రవంతిలోకి చేరారు. లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి కలిగిన కేశాలు వంటి కీలక నేతలు ఉండటం విశేషం. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంలోనే మొత్తం 763 మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి ప్రభుత్వానికి లొంగిపోయారని వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల కూంబింగ్ కార్యకలాపాలు ముమ్మరం కావడంతో, తమ రక్షణ కోసం మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారేనని, తెలంగాణకు చెందిన వారు కేవలం ఒక్కరే ఉన్నారని డీజీపీ స్పష్టం చేశారు. ఒకప్పుడు సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీల్లో తెలంగాణ వాసుల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండేదని, కానీ ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు. సెంట్రల్ కమిటీలో 11 మంది నుంచి ఇద్దరు, స్టేట్ కమిటీలో 24 మంది నుంచి కేవలం ఇద్దరు మాత్రమే మిగిలారని, వారు కూడా త్వరలోనే లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. లొంగిపోయిన 42 మందికి పునరావాస ప్యాకేజీ కింద రూ. 1.93 కోట్ల నగదును అందజేయడంతో పాటు, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారికి ప్రత్యేక ఆరోగ్య కార్డులను కూడా జారీ చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పునరావాస అవకాశాలను అందిపుచ్చుకుని, అడవి బాట పట్టిన వారంతా తిరిగి రావాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సర్వభూత దయయే తపస్సు
## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.





**గడివేముల. ఏప్రిల్ 10 . (నంది పత్రిక ):**సర్వభూతములపై దయకలిగి ఉండడమే నిజమైన తపస్సని, భూతదయ పరమాత్మృష్టమైన మార్గమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గడివేముల మండలం, కరిమద్దెల గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. గత మూడు రోజులు కె. సిద్ధారెడ్డి శ్రీమద్రామాయణం, మహాభారతం, భాగవతంపై చేసిన ప్రవచనాలు,తెలుగు నాగరాజుబృందం చేసిన భజనలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక భక్త సమాజ సభ్యులు ఎ. సోమసుందర రెడ్డి, యం. శివారెడ్డి, కె.శివారెడ్డి, కె. నారాయణ, ఎస్.శేఖర్ రెడ్డి, గుండం వెంకట రెడ్డి, జి. జయమ్మ, పూజారి కరణం జ్యోతి, పి. రామలక్ష్మమ్మ, అరుణ లక్ష్మి, ఎ. ఎల్లమ్మ, కుమ్మరి వెంకట సుబ్బమ్మ, లక్ష్మిదేవి, సుబ్బలక్ష్మన్న, హరిత, శోభ, చెన్నమ్మపాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



# కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించండి..

**తరచూ నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోండి......**
**రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించండి....**
**కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 36 మందిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేత.....**
**జిల్లా పోలీసు అదికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన......**
**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్..**



**నంద్యాల క్రైం, ఏప్రిల్10(నంది పత్రిక):-** నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ జిల్లా పోలీసు అదికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి సమీక్షా(రివ్యూ) నిర్వహించి నేరనియంత్రణకు,పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరస్థులను గుర్తించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని( సుధర్శన్, గాండీవ, సెయిర్, క్రై -మ్యాక్)మొదలగు వాటిని ఉపయోగించుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో గౌరవప్రదంగా మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయండి. కేసుల దర్యాప్తు, పరిష్కారం,ప్రాపర్టీ నేరాలలో ముద్దాయిల అరెస్ట్, బందోబస్తు విధులు మొదలగు వాటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 36 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ల వారీగా యూ.ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. మహిళల భద్రత,సైబర్ క్రైమ్,శాంతి భద్రతల పరిరక్షణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులపై సమీక్షించారు.వాటి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అలవాటు పడిన నేరస్తుల కదలికలపై నిఘా ఉంచండి. మరియు ప్రాపర్టీ నేరాలు చేసిన వారిపై అవసరమైతే షీట్స్ ఓపెన్ చెయ్యండి. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేకుండా మరియు భౌతిక దాడులు జరుగకుండా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే రోడ్డు రవాణా సంస్థ,ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో నియంత్రణ చర్యలు చేపట్టాలి. మహిళలు భద్రత కొరకు వారు ఎక్కువగా సంచరించు ప్రదేశాలలో ప్రత్యేక దృష్టి ఉంచి పెట్రోలింగ్ పెంచడంతో పాటు నిఘా కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి. నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు పాత సీసీ కెమెరాలపై నిరంతర పర్యవేక్షణ ఉంచండి. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఎం.జావళి ఆల్ఫోన్స్, రామంజి నాయక్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలల్లో తెలుగు బోధన తప్పనిసరి చేయాలి
## ప్రముఖ కవి కొప్పుల ప్రసాద్



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 10 . (నంది పత్రిక ):**ప్రస్తుత కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యా సంస్థలు కేవలం వ్యాపార దృక్పథంతో వ్యవహరిస్తూ, మాతృభాష అయిన తెలుగును విస్మరించడం విద్యార్థుల మేధో వికాసానికి గొడ్డలి పెట్టు అని ప్రముఖ కవి, తెలుగు భాషాభిమాని, విశ్వసాహితీ కళావేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి.కొప్పుల ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ద్వితీయ భాషగా తెలుగును కాదని, కేవలం మార్కుల వేటలో పడి ఇతర భాషలను ప్రోత్సహించడం సరికాదని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనలను, సృజనాత్మకతను సహజంగా వ్యక్తపరచడానికి మాతృభాషను మించిన సాధనం మరొకటి లేదు. భాష కేవలం మార్కుల కోసం కాదు, అది మన అస్తిత్వం.తెలుగు సాహిత్యం ద్వారానే మన పూర్వీకులు అందించిన నైతిక విలువలను, మన సంస్కృతీ సంప్రదాయాలను నేటి తరానికి సులభంగా అందించగలం. మాతృభాషకు దూరమైతే మన మూలాలకు దూరమైనట్లే.వాడుకలో లేని భాషలను కేవలం పరీక్షల కోసం చదవడం వల్ల విద్యార్థులకు సరైన భాషా పరిజ్ఞానం అబ్బదు. నిత్య జీవితంలో ఉపయోగపడే తెలుగును చదవడం వల్ల భావ వ్యక్తీకరణ మెరుగుపడుతుంది. భవిష్యత్తులో ~~~రాజ, టెట్ (ుజు), డీఎస్సీ (ఋాజ) వంటి రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో తెలుగు భాషపై పట్టు ఉన్న విద్యార్థులకు అదనపు ప్రయోజనం ఉంటుంది. కేవలం తక్షణ లాభం చూడకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలి.విద్యా సంస్థలు కేవలం "ట్రెండ్" పేరుతో వ్యాపార ధోరణిని అనుసరించకుండా, మాతృభాషను గౌరవించేలా నిర్ణయాలు తీసుకోవాలి. విద్యార్థులకు నచ్చిన భాషను ఎంచుకునే స్వేచ్ఛను కల్పించాలి.తెలుగు భాషా వైభవాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, విద్యా సంస్థలు తమ నిర్ణయాన్ని పునరాలోచించి తెలుగు బోధనను కొనసాగించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# పి ఎం డి ఎస్ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ సాగు పై అవగాహన కార్యక్రమం

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 10 (నంది పత్రిక):** రుద్రవరం మండల వ్యవసాయ అధికారి జి సుమతి ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రాల సిబ్బందికి మరియు ఏపీ సీన్ఎఫ్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట కాలానికి సంబంధం లేకుండా ప్రధాన పంటకు ముందుగా 20 నుంచి 30 రకాల వివిధ పంటల విత్తనాలను కలిపి పొలంలో వెదజల్లడం వలన వచ్చే ఎండాకాలంలో భూమిని ఖాళీగా ఉంచకుండా నీటి వసతి ఉన్న రైతులు తప్పనిసరిగా వేసుకోని 30 నుంచి 40 రోజుల లోపల భూమిలో కలియ దున్నడం వలన నేలలో కార్బన్ శాతం పెరిగి నేల సారవంతంగా తయారవుతుందని తద్వారా రైతులకు రసాయన ఎరువులు వినియోగం తగ్గించడం రైతులకు పెట్టుబడి తగ్గి నికర ఆదాయం వస్తుందని తెలిపారు. త్వరలో రైతులకు పీఎండీఎస్ - నవధాన్యాల కిట్లను కావాల్సిన రైతులకు త్వరలో అందిస్తామని కావలసిన రైతులు రైతు సేవ కేంద్రాల సిబ్బందిని మరియు ఏపీ సీన్ ఎఫ్ సిబ్బంది ద్వారా తీసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు ఏపీ సీన్ ఫ్, ఎఫ్ ఎం టి బాలస్వామి బి ఆర్ సి సెంటర్ జోజి, రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించండి.
## - తహసిల్దార్ ఉమారాణి

**కొత్తపల్లి - నంది పత్రిక:** గ్రామాలలోని రైతులకు ఉపయోగపడేల పనులను గుర్తించాలని తహశిల్దార్ ఉమారాణి సూచించారు మండల పరిదిలోని గువ్వలకుంటకల గ్రామ శివార్లలో విబిజి రాంజీ పథకంలో భాగంగా కొత్తపనులు గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విబిజి రాంజీ క్రింద జలధార జలహారతి కార్యక్రమం ద్వారా రైతుల పంట పొలాలకు ఉపయోగ పడేవిధంగా పీడర్, పీల్డ్ చానల్(పంటకాలువలు)లను గుర్తించామన్నారు గువ్వలకుంట చెరువు అలుగు నుండి కొత్తపల్లె చెరువులోకి దొంగు రస్తా నుండి కొత్తపల్లే చెరువులోకి నీటి సరఫరా కోసం రెండు మెజర్ కెనాల్లను పరిశీలించామన్నారు. నీటితో పాటు మరో రెండు పీల్డ్ చానల్లను గుర్తించామన్నారు సిబ్బంది రైతులకు అవసరమైన పనులను గుర్తించాలని సూచించారు



# ప్రయాణికుల నరకయాతన చూసి చలించిన హ్యూమన్ రైట్స్.. తక్షణమే స్పందించాలని డిమాండ్!

**కలసపాడు, ఏప్రిల్ 10: (నంది పత్రిక ):** కడప టు విజయవాడ ప్రధాన రహదారి అయినా పోరుమామిళ్ల - కొమరోలు రూట్ లో అల్లినగరం గ్రామం వద్ద ప్రస్తుతం జరుగుతున్న రహదారి పునర్నిర్మాణ పనుల కారణంగా అటు వైపు రాకపోకలను అధికారులు పూర్తిగా నిలిపివేశారు. ఈ నేపథ్యంలో పోరుమామిళ్ల నుండి కొమరోలు వైపు వెళ్లే వాహనాలను ప్రత్యామ్నాయంగా కలుసపాడు మీదుగా మళ్లించారు. అయితే, ఈ నిర్ణయం వాహనదారులకు కొత్త చిక్కులు తెచ్చిపెట్టింది. పోరుమామిళ్ల నుండి కలుసపాడు, గిద్దలూరు మార్గంలో భారీ లోడ్ వాహనాలు (హెవీ వెహికల్స్) విపరీతంగా పెరగడంతో కలుసపాడు రోడ్డు తీవ్రంగా దెబ్బతిని పూర్తిగా గుంతలమయంగా మారింది.ఈ అధ్వాన్నపు రహదారిపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు గుంతలను గమనించలేక అదుపుతప్పి కింద పడి తీవ్ర గాయాలపాలవుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో భారీ వాహనాల తాకిడికి రోడ్డు పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ ఫణి రావు,ఆర్గనైజర్ సెక్రెటరీ పి వి ఐ రాజు, రామ కోటేశ్వరరావు, నాగేష్ తీవ్రంగా స్పందించారు. అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని కలుసపాడు మార్గంలోని ప్రమాదకరమైన గుంతలను పూడ్చాలని, అదేవిధంగా అల్లినగరం వద్ద జరుగుతున్న రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రధాన రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. వాహనదారుల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా, త్వరితగతిన మరమ్మతులు పూర్తి చేసి ప్రయాణాన్ని సుగమం చేయాలని వారు కోరుతున్నారు



# పర్యావరణహిత వినాయక చవితి జరుపుదాం




### ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నిరోధానికి ముందస్తు సమావేశం ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 10నంది పత్రిక** రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలు పర్యావరణానికి హాని కలిగించని, ప్రకృతి సిద్ధమైన పదార్థాలతో తయారుచేసిన మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో శుక్రవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన "వినాయక చవితి ఉత్సవాలు పర్యావరణహితంగా ఎలా నిర్వహించాలి" అనే అంశంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నియంత్రణకు ముందస్తుఇ సమాచారాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం పండగ సమయంలో సమావేశం ఏర్పాటు చేయడం ఎటువంటి ప్రయోజనం ఉండటం లేదని, సుమారు 6 నెలల ముందు నుండే విగ్రహాలు తయారు చేస్తూ ఉంటారని అన్నారు. ప్లాస్టిక్ ప్యారిస్ విగ్రహాల తయారీపై ఆ సమయంలో ఆంక్షలు విధించడం వలన సంబంధిత పేద కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని వారు విగ్రహాలు తయారీ మొదలు పెట్టక ముందే వారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి విషయాన్ని తెలియజేస్తే ప్రయోజనం ఉంటుందని ముందస్తుగా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిలోనూ, గ్రామాల్లోని మండపాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించే ఆనవాయితీ ఉందన్నారు. అయితే ఈ సందర్భంగా వినియోగించే విగ్రహాలు పర్యావరణానికి అనుకూలంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పిఓపీ) మరియు కృత్రిమ రసాయనాలతో తయారుచేసిన విగ్రహాల వల్ల వాయు మరియు జల కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. విగ్రహాల తయారీదారులు ప్రధానంగా మట్టి ఆధారిత విగ్రహాలను తయారు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి హానికర పదార్థాలను ఉపయోగించరాదని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా విగ్రహాల తయారీ మరియు వినియోగంపై కట్టుదిట్టమైన నియంత్రణ అవసరమని పేర్కొన్నారు. రానున్న వినాయక చవితి సందర్భంగా మండల, డివిజనల్ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్డీవోలకు ఆదేశించారు. ఇళ్లలో ఒక అడుగు ఎత్తు వరకు, మండపాలలో నాలుగు అడుగులకు మించకుండా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు పర్యావరణహిత వినాయక విగ్రహాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం వల్ల జల వనరులు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థలు, వినాయక విగ్రహాల తయారీదారులతో జిల్లా కలెక్టర్ సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం "పర్యావరణహిత వినాయక చవితి జరుపుదాం" ప్రచార పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సిహెచ్ మూర్తి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హరి సూర్య ప్రకాష్, డీఈఓ ఈ.నారాయణ, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వినాయక విగ్రహాల తయారీదారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు ఆన్‌లైన్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.



# మైనర్ బాలికపై అత్యాచారయత్నం

### ఆకతాయికి దేహశుద్ధి చేసిన స్థానికులు

### పోలిసుల అదుపులో నిందితుడు

**బనగానపల్లె ఏప్రిల్ 10 నంది పత్రిక** బనగానపల్లె పట్టణానికి చెందిన అక్కా తమ్ముడు శుక్రవారం మధ్యాహం సమయంలో కూలి పనికి వెళ్ళిన అమ్మానాన్న దగ్గరకు వెళ్తుండగా ఒక యువకుడు వారిని ఆటకాయించి బాలికను బలవంతంగా ఎత్తుకొని ప్రక్కనే ఉన్న బ్రిడ్జి కిందకు తీసుకెళ్లి అత్యాచారం చేసేందుకు ప్రయత్నించి బాలికను ఇష్టారీతిలో బలవంతం చేస్తుండగా బాలిక అరుపులు మరియు రోడ్డు మీద ఉన్న తమ్ముడు రోడ్డున వెళ్లే వారిని ఆపి విషయం చెప్పాడు దింతో కొందరు బ్రిడ్జి కిందకు వెళ్ళి చూసి వాడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన శుక్రవారం బనగానపల్లె నుండి పాణ్యం వెళ్లే రహదారి లో సి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో జరిగింది. పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన పిర్యాదు మేరకు కొండపేటకు చెందిన తేజోందర్ (19) అనే యువకుడి ని అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మైనర్ బాలికకు ఆసుపత్రిలో చికిత్స అనంతరం తల్లిదండ్రులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

# చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ



నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్ణయం నిర్వహించారు. ప్రాతః కాలముననే అర్చకులు అమ్మవారికి కుంకుమర్చనలు, దీపాలంకరణాలతో పూజలు నిర్వహించారు. శుక్రవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు కార్యక్రమం లో భక్తులు ఆలయ సిబ్బంది, పూజారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను పటిష్ఠంగా అమలు చేస్తున్నాం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్, 10(నంది పత్రిక):-** కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ అజయ్ కుమార్ సాహు, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఎకనామిక్ ఆఫీసర్ రూబల్ కుమార్, డ్వామా పిడి సూర్యనారాయణ మూర్తి, హౌసింగ్ పిడి శ్రీహరి గోపాల్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, ఎల్డిఎం రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి అమలు చేస్తున్న పథకాలైన హౌసింగ్, ఉపాధి హామీ పనులు, పంచాయతీ రాజ్ పనులు, నైపుణ్య అభివృద్ధి పనుల పరిశీలన నిమిత్తం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు రావడం జరిగిందన్నారు. వారు జిల్లాలోని బనగానపల్లె, రుద్రవరం, కొలిమిగుండ్ల, నంద్యాలలో పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. హౌసింగ్, ఉపాధి హామీ పనులు ఒకే ఐడి వచ్చేలా చూడాలని, చాబోలులో గ్రామంలో సాగి పథకం క్రింద ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ పనులతో మిగతా పనులు కూడా పూర్తి చేయాలన్నారు. అంతేకాకుండా డిసిల్టింగ్, ఫీల్డ్ ఛానెల్స్ పనులు కూడా పూర్తి చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రణాళికల వారీగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ అజయ్ కుమార్ సాహు మాట్లాడుతూ ముఖ్యంగా ఉపాధి హామీ పనులకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, ఈసీలు, ఎస్పీఓలకు వారి వీధుల పట్ల మంచి అవగాహన కలిగి ఉన్నారని ఏ రాష్ట్రంలో కూడా ఇంతటి సమన్వయంతో పనులు జరగట్లేదని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.

# వైయస్ షర్మిలా రెడ్డి పాదయాత్రకు కర్నూలు డీసీసీ సంఘీభావం




**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అనంతపురం జిల్లాలో జరుగుతున్న పాదయాత్రలో, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి పాల్గొన్న సందర్భంలో, కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి. క్రాంతి నాయుడు ఆధ్వర్యంలో 20 మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు డీసీసీ బృందం, వైయస్ షర్మిలా రెడ్డితో కలిసి సుమారు 10 కిలోమీటర్లు పాదయాత్రలో నడుస్తూ, ఉపాధి హామీ చట్టం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు, అనుబంధ విభాగాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని పాదయాత్ర విజయవంతానికి తమ వంతు కృషి చేశారు.



# పారిశ్రామిక అభివృద్ధికి వేగం ఉపాధి అవకాశాల విస్తరణకు కలెక్టర్ పిలుపు




### రెన్యూవబుల్ ప్రాజెక్టులపై సమీక్ష భూసేకరణ సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లాలో పరిశ్రమల వాటా పెంపుపై దృష్టి

### స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు

### పారదర్శక భూమి కేటాయింపులు సింగిల్ డెస్క్ విధానానికి ప్రాధాన్యం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 10(నంది పత్రిక):** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసి, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వివిధ ప్రాజెక్టుల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిపాలనా మరియు స్థానిక సమస్యలపై సమీక్ష చేపట్టారు. సోలార్, విండ్, సీబీజీ, బిఇఎస్ఎస్ వంటి మొత్తం 17 ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీవోలు ప్రాజెక్టుల కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం జనాభాలో 78 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని తెలిపారు. పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లా జిడిపిలో పారిశ్రామిక రంగం వాటా కేవలం 19 శాతం మాత్రమే ఉండగా, వ్యవసాయం 42 శాతం, సేవా రంగం 39 శాతం వాటాను కలిగి ఉన్నాయని వివరించారు. ప్రత్యేకంగా సెకీ ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్షిస్తూ, కొలిమిగుండ్ల మండలం ఇటీక్యాల గ్రామంలో ఇప్పటికే 38.10 ఎకరాల భూమి కేటాయించగా, అదనంగా అవసరమైన 9.20 ఎకరాల్లో 6.32 ఎకరాలకు సర్వే పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన భూమికి సంబంధించి తహశీల్దార్ కార్యాలయం నుండి ఎలియనేషన్ లెటర్‌ను త్వరితగతిన పొందాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల భాగంగా గ్రీన్‌కో సంస్థ కటికవానికుంట ప్రాంతంలో సుమారు 4,118 ఎకరాల భూమిని కోరగా, భూమి లభ్యతపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆర్డీఓను ఆదేశించారు. అదేవిధంగా ఏపీ జెన్‌కోకు అవసరమైన రహదారి సౌకర్యం కోసం ప్రభుత్వ భూములను గుర్తించాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అవసరాల కోసం దాదాపు 6,000 ఎకరాల భూమి అవసరమని అంచనా వేయగా, ప్రస్తుతం సుమారు 5,800 ఎకరాలు అవసరమని గుర్తించారు. గోరుగట్ల, తట్టెకొండపల్లి, చెన్నకేశవపల్లి ప్రాంతాల్లో సుమారు 7,500 ఎకరాల భూమిని ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. ఈ భూములు ప్రభుత్వమా, అసైన్డ్ భూములా అన్న విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూమి కేటాయింపుల ప్రక్రియలో పారదర్శకతను పాటిస్తూ, ఒక వారంలో ఫిజిబిలిటీ రిపోర్ట్, తదుపరి వారంలో ప్రతిపాదనలు సమర్పించి మొత్తం ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. రీ-సర్వేలో 5 శాతం వరకు వ్యత్యాసాలను అనుమతిస్తూ, అంతకంటే ఎక్కువ ఉంటే కేసు వారీగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేట్ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ శాఖ నుంచి క్లియరెన్స్ తీసుకోవాలని సూచించారు. భూమి మార్పిడి ప్రక్రియలో సింగిల్ డెస్క్ విధానాన్ని అనుసరించాలని, దేవదాయ శాఖ భూములకు సంబంధించిన వివరాలను కమిషనర్ కార్యాలయానికి పంపాలని తెలిపారు. ఏపిఐఐసీ భూమి సమస్యలను జోనల్ స్థాయిలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అలాగే రీ-సర్వే రికార్డులు మరియు పాత రికార్డుల మధ్య వ్యత్యాసాలను సరిచేసి వెబ్‌ల్యాండ్ 2.0లో నవీకరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఏఎంపి ఎన్హెచ్ ప్రాజెక్ట్ కింద 1,360 ఎకరాల భూమిలో 507 ఎకరాల రిజిస్ట్రేషన్ పూర్తైందని, మిగిలిన 850 ఎకరాలు త్వరలో పూర్తవనున్నట్లు అధికారులు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మ్యూటేషన్లను రెండు రోజుల్లో పూర్తి చేసి, నెడ్‌క్యాప్ పేరుమీద నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇద్దంపల్లి, అమడగుంట్ల గ్రామాల్లో మ్యూటేషన్లు పెండింగ్‌లో ఉండగా, వెబ్‌ల్యాండ్ 2.0లో సాంకేతిక సమస్యల కారణంగా సుమారు 30 ఎకరాల ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలిపారు. మొత్తం 9,645 ఎకరాల భూమిని హ్యాండోవర్ చేయగా, అందులో 70 శాతం భూమికి హద్దులు నిర్ణయించినట్లు వెల్లడించారు. భూమి సర్వేలు, బౌండరీల నిర్ధారణ, 580 ఎకరాల భూమి అప్పగింతలో ఉన్న జాప్యం, ఎలక్ట్రికల్ లైన్ల సమన్వయం, పనికిరాని భూముల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎర్రగుడి ప్రాంతంలో కోఆర్డినేట్ల వ్యత్యాసాలను సరిచేసి సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన భూమి కేటాయింపులు, పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేసి పెట్టుబడులను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.




# బనగానపల్లెలో 13 ఏళ్ల బాలికపై దాడి నిందితుడిని పట్టుకున్న స్థానికులు

### సిఎంఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో దారుణ ఘటన

**బనగానపల్లె, ఏప్రిల్ 10 నందిపత్రిక** బనగానపల్లె పట్టణంలోని సిఎంఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో శుక్రవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. 13 ఏళ్ల బాలికపై ఒక వ్యక్తి దాడికి పాల్పడినట్లు సమాచారం.బాలికను రక్షించేందుకు ప్రయత్నించిన సమయంలో ఆమెకు గాయాలు కాగా, సంఘటనను గమనించిన ఆమె తమ్ముడు కేకలు వేయడంతో స్థానికులు వెంటనే స్పందించారు. నిందితుడిని పట్టుకుని చితకబాది అనంతరం పోలీసులకు అప్పగించారు. గాయపడిన బాలికను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమెకు వైద్య సేవలు అందుతున్నాయని అధికారులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు.

# ఎన్డీఏలో సత్తా చాటిన నంద్యాల జిల్లా విద్యార్థులు

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 10నంది పత్రిక** నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని తత్తూరు గ్రామానికి చెందిన విశ్వనాథరెడ్డి కుమారుడు కోవిడ్ రెడ్డి మరియు ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామానికి చెందిన ప్రసాద్ కుమారుడు పావన నరసింహ విద్యార్థులు కోరుకొండ సైనిక్ స్కూల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఎన్ డి ఏ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాశారు ఈనెల 8వ తేదీన ఎన్డీఏ తుది ఫలితాలు వెలువడగా అందులో కోవిద్ రెడ్డి ఆల్ ఇండియా 46వ ర్యాంకు సాధించాడు అలాగే పావన నరసింహ ఆల్ ఇండియా 378 వ ర్యాంకు సాధించాడు వీరితో పాటు కోరుకొండ సైనిక్ స్కూల్లో చదువుతున్న 13 మంది విద్యార్థులు ఎన్డీఏ కు సెలెక్ట్ కావడం పట్ల సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు అధ్యా పక బృందము విద్యార్థులను అభినందించారు. కోవిద్ రెడ్డి మరియు పవన నరసింహ ఇరువురు విద్యార్థులు ఎన్డీఏ సెలెక్ట్ కావడం పట్ల వారి సొంత గ్రామాల్లో ప్రజలు మరియు వారి తల్లిదండ్రులు వారిని అభినందించారు. వీరు సెలెక్ట్ కావడంతో గ్రామంలోమిఠాయి పంచారు. విద్యార్థులు ఇద్దరు నంద్యాల జిల్లా నుండి ఇండియాకు సెలెక్ట్ కావడం మన నంద్యాల జిల్లాకే చాలా గర్వకారణం





# మహిళా బిల్లుతో పాటు..సమాజ రుగ్మతలపైనా చర్చించాలి !

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్దత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగాచూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం.

మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది.

ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్థపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్ములాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

## గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే హెల్త్ సెంటర్ : ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

### 36 లక్షలతో హెల్త్ సెంటర్ నిర్మాణ భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.



**నందికొట్కూరు ఏప్రిల్ 10 ( నంది పత్రిక)** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విదంగా ప్రజల ఆరోగ్యమే పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం హెల్త్ సెంటర్ నిర్మాణాలను చేపట్టడం జరుగుతుంది ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం పగిద్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో 36 లక్షలతో నిర్మించబోయే నూతన హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి అధికారులు భూమి పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హాజరై ప్రత్యేక పూజలు అనంతరం హెల్త్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో పలువురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే స్వయాన వారి గృహాలకు వద్దకు వెళ్లి ఏం సలీం భాష 25000, శంకరమ్మ 42,000, ఘనపురానికి చెందిన బొబ్బటి జయరామిరెడ్డి 47726 రూపాయల చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం సహాయనిధి లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయుడుకి మరియు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పలు చాని మహేశ్వర్ రెడ్డి,గ్రామ టిడిపి నాయకులు సీఎం షమిన్, మద్దిలేటి గౌడ్, కుమ్మరి గోవిందు, వివిధ శాఖల అధికారులు మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీఎస్టీ వసూళ్లలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ప్రత్యేక చొరవచూపాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 10నంది పత్రిక** భీమవరం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన వాణిజ్య పన్నుల వసూళ్ళలో చేపట్టవలసిన చర్యలపై వాణిజ్య పన్నుల శాఖతో పాటు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో జీఎస్టీ వసూళ్లను పెంచడం, పన్ను చెల్లింపుల పర్యవేక్షణను కట్టుదిట్టం చేయడం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ ఇంజనీరింగ్ శాఖల పరిధిలో కాంట్రాక్టర్ల ద్వారా చేపట్టే అభివృద్ధి పనుల్లో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి కాంట్రాక్టర్ ఒక పనికి అనుబంధంగా కొనుగోలు చేసే నిర్మాణ సామగ్రి, ఇతర వస్తువులపై జీఎస్టీ చెల్లింపులు జరుగుతున్నాయా లేదా అన్నది క్రమం తప్పకుండా పరిశీలించాలన్నారు. అవసరమైతే సంబంధిత శాఖలు పరస్పరం సమన్వయం చేసుకొని పన్ను ఎగవేతలను నివారించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, పరిశ్రమల శాఖ అధికారులు ఉద్యమ్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ పొందుతున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక వేత్తల పన్ను చెల్లింపుల డేటాను సమగ్రంగా విశ్లేషించాలని సూచించారు. కొత్తగా ప్రారంభమయ్యే



యూనిట్లు కూడా జీఎస్టీ చట్టాల ప్రకారం నమోదు చేసుకుని, సరైన విధంగా పన్నులు చెల్లించేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఆక్వా రంగం ముఖ్యమైన ఆదాయ వనరుగా ఉన్నందున, ఆక్వా ఉత్పత్తులకు అనుబంధంగా వినియోగించే ఫీడ్, మందులు, పరికరాలు వంటి వస్తువులపై కూడా జీఎస్టీ చెల్లింపులను ఖచ్చితంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ రంగంలో పన్ను అనుసరణ పెరగడం ద్వారా ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. సమయానికి నిజాయితీగా పన్నులు చెల్లిస్తున్న ఉత్తమ పన్ను చెల్లింపుదారులను గుర్తించి వారికి ప్రశంసలు అందజేసే అందజేసే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ చర్యల ద్వారా ఇతర వ్యాపారవేత్తలకు ప్రోత్సాహం లభించి పన్ను చెల్లింపులపై సానుకూల దృక్పథం పెరుగుతుందని పేర్కొన్నారు . ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కె.పి.శైలజ, అసిస్టెంట్ కమిషనర్ కె.వి.శ్రీనివాసరావు, ఉప సహాయ కమిషనర్లు టి.కృష్ణ తాతాజీ, టి.నాగ ప్రసాద్, హౌసింగ్ పిడి జి. పిచ్చయ్య, పంచాయతీరాజ్ ఎస్.ఈ శ్రీనివాసరావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఎ. నాగేంద్ర ప్రసాద్, జిల్లా స్వర్ణ గ్రామస్వర్ణ వార్డు అధికారి వై. దోసి రెడ్డి, జిల్లా రవాణా అధికారి కృష్ణారావు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు..

# స్నేహ పుష్పాన్ని పెంచుదాం మైత్రి పరిమళాలు పంచుదాం

**నంది పత్రిక:** స్నేహం మనిషికి ఒక వరం మార్కెట్లో కొంటె దొరకనిది మనుసుల మమతలకలయిక భంథం స్నేహంస్నేహాని కన్న మిన్న లోకాన ఏదీ ఉండదు.నిజాయితీ అనే నేలలోనమ్మకం అనే విత్తనాన్నీ నాటుదాం స్నేహ పుష్పాన్ని పెంచుదాం.కష్టాలెన్ని ఎదురైన తోడుగానిలిచి ఓర్పు అనే ఎరువును వేద్దాం.స్నేహ వృక్షాన్ని పెంచుదాం సంక్షోభ సమయాన చేదోడుగా నిలిచి సహనమనే రక్షణ కవచం తొడిగేది స్నేహం.మది అనే మట్టిలోప్రేమ మమత అవగాహన ఆర్ధతలను విత్తుదాం.నిజాయితీ నీటితో నిత్యం తడుపుదాంఅసూయ తుపాను.అడ్డువచ్చినా ఓర్పు అనే వేళ్ళతో నిలబడుదాంహద్దులు లేని స్వేచ్ఛా వనంలో ప్రేమను పంచే తుమ్మెదలం అవుదాంద్వేషపు గాలులకు వాడిపోక ప్రేమతో

ప్రతిరోజు కాపాడుకుందాం.హృదయ క్షేత్రన నిష్కల్మష భావనతోఅచంచల విశ్వాసాన్ని భీజంగా నాటుదాంహృదయమనే పచ్చని తోటలో నమ్మకం

అనే విత్తనం నాటుదాం.ఆప్యాయత అనే అమృతం పోసి

కన్నీరు తుడిచే ధైర్యం అనే

అండను ఇద్దాం.భద్రతకు భరోసగా నిలుద్దాం.వైరుధ్యాల పోరలను పటాపంచలు చేసిసమభావపు పరిమళాన్నిదశ దిశలా వ్యాపింప చేద్దాం.జగమంతా స్నేహ పుష్పాన్ని పెంచుదాం.మైత్రి పరిమళాన్ని పంచుదాంకుల మతాల భేదాలు మరిచిమానవత్వాన్ని పరిమళింప

చేద్దాం.ద్వేషపు తుపానుకు తలవంచకప్రేమ అనే ప్రాణవాయువుతోస్నేహానికి జీవం పొద్దాం.ఎల్లలు ఎరుగని స్నేహంతో దేశాల మధ్య శాంతిసంహార్ధత సౌభ్రాతృత్వ పరివ్యాప్తితో మైత్రి పరిమళాన్నిదశ దిశలా

వ్యాపింప చేద్దాం.స్నేహం ఒక తీపి జ్ఞాపకం.అది ఎప్పటికీ మరిచిపోలేం

స్నేహం మన ఆనందాన్ని

రెట్టింపు చేస్తుంది.దుఃఖాన్ని

పంచుకొని సంతోషాన్ని

పెంచి బాధను తగ్గిస్తుంది.కష్టాల్లో తోడుండి కన్నీళ్లు

తుడిచే స్నేహితుడు వంద

బంధుత్వాల కంటె మిన్న.మాతృ దేవోభవ పితృ దేవోభవ

ఆచార్యదేవోభవతో పాటు

మిత్రు దేవోభవను స్మరించాలి.స్నేహాన్ని పంచాలిస్నేహాని కన్న మిన్న లోకానలేదురా కడదాక నీడలాగ నిను వీడి పోదురా.నీ గుండెల్లో పూచేటిది నీ శ్వాసగా నిలిచేదిఈ స్నేహమొకటేనురాఅన్న ప్రాణస్నేహితుల చిత్రగీత రచయిత భువనచంద్ర వాక్యను

యువత స్ఫూర్తిగా తీసుకోవాలి.స్నేహమే మన శాశ్వతం స్నేహమే మన జీవితం

స్నేహమే మనకున్నది

స్నేహమే మన పెన్నిధి

స్నేహశీలత సమాజజీవనశైలి కావాలిమైత్రి పరిమళాన్ని

పరివ్యాప్తి చేస్తూ వికసిత భారత్ లక్ష్య సాధనకు మైత్రి

పరిమళాలతోసుస్థిర ప్రగతికి

పురోగతికి పాటుపడుదాం.మానవ మనుగడ సాదిద్దాం.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ

ఎకనామిక్ ఫోరం ఫ్రీలాన్స్ రచయిత కాలమిస్ట్ మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి మాజీ కరెస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య లా కాలేజీ

కరీంనగర్



# ప్రకృతి వ్యవసాయంను రైతులు అలవర్చుకోవాలి






### - మండల వ్యవసాయాధికారి అమిరున్నీసా బేగం

**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలోని రైతులు ప్రకృతి వ్యవసాయంను అలవర్చుకోవాలని మండల వ్యవసాయాధికారి అమిరున్నీసా బేగం సూచించారు. శుక్రవారం స్థానిక మహిళ మండలి సమాఖ్య కార్యాలయం నందు ఏపీఎం పుల్లయ్య అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఈ సంవత్సరములో ఎలినో ప్రభావం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎలినోని దృష్టిలో ఉంచుకొని పీఎండీఎస్ సీడ్స్ గురించి వివరంగా రైతులకు చెప్పడం జరిగింది. అలాగే పిఎండిఎస్ యొక్క ఉపయోగాలను వివరించారు. ప్రతి బీఆర్సీ సెంటర్ ద్వారా పీఎండీఎస్ కిట్స్, ఇన్పుట్ అందు బాటులో ఉంటాయని చెప్పారు¸ 20 సెంట్లలోన ఏటీఎం మోటలు వేసుకుంటే నిరంతరం ఆదాయం వస్తుందని ఏటీఎం ఉపయోగాలు వివరించారు. ఏక పంట కాకుండా అంతర పంటలు కూడా వేసుకోవడం వలన అధిక ఆదాయం వస్తుంది ని రైతులకు తెలియజేశారు. రసాయన వ్యవసాయం తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయాలని ప్రకృతి వ్యవసాయం చేయడం వలన అధిక ఆదాయం వస్తుందని రైతులకు సూచించారు. డీఆర్డీఏ, సెర్ప్ సహకారంతో మహిళా సంఘాల ద్వారా మరింత ముందుకు తీసుకొని ' పోవడానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వెదురు పంటను వేసుకోవాలని, అలాగే మునగ తోటను వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎఫ్పీఓ అధ్యక్షుడు నాగరాజు, ఎఫ్పీఓమెంబర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



### కడప జిల్లాలో ఇంటర్ విద్యార్థిని గొంతుకోసి చంపిన యువకుడు

కడప జిల్లాలోని ఖాజీపేటలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థినిని ఓ యువకుడు గొంతు కోసి కిరాతకంగా హత్య చేశాడు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం జరగగా, స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళితే... ఖాజీపేటకు చెందిన కీర్తన ఇంటర్మీడియట్ చదువుతోంది. పరీక్షలు పూర్తికావడంతో ఇంటి వద్దే ఉంటోంది. శుక్రవారం ఉదయం ఆమె తల్లిదండ్రులు వ్యాపార పనులపై బయటకు వెళ్లారు. ఇంట్లో కీర్తన ఒంటరిగా ఉన్న సమయంలో వెంకటేశ్ అనే యువకుడు వచ్చి, ఆమె గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన తల్లిదండ్రులు, తమ కుమార్తె రక్తపు మడుగులో పడి ఉండటాన్ని చూసి షాక్‌కు గురయ్యారు. ఆరు నెలల క్రితం నిందితుడు వెంకటేశ్... కీర్తన సోషల్ మీడియాలో ఫొటోలు పెడుతోందని, కంట్రోల్ లో పెట్టుకోవాలని తమకు ఫిర్యాదు చేశాడని తల్లిదండ్రులు తెలిపారు. అయితే, తమ కుమార్తె వద్ద అసలు ఫోనే లేదని, అప్పటి నుంచి ఆమెపై కక్ష పెంచుకుని ఈ దారుణానికి పాల్పడ్డాడని వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ ఆరోపించారు.

# ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీపై ఫోకస్

హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణెళి ధ్యేయంగా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ' ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఇప్పుడు నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. భాగ్యనగరంలో పెరుగుతున్న నేరాలకు మత్తు పదార్థాలే కారణమని గుర్తించిన పోలీసులు, రౌడీషీటర్ల పని పట్టేందుకు సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రౌడీషీటర్లను పిలిపించి వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. సీపీ సజ్జనార్ ఆదేశాలతో రౌడీషీటర్లకు డ్రగ్ టెస్టులు నిర్వహించారు. నగరంలో ప్రస్తుతం 1,300 మందికి పైగా రౌడీషీటర్లు ఉన్నారు. వారిలో 250 మందికిపైగా డ్రగ్ టెస్టులు నిర్వహించారు. 190 మందికి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ రౌడీషీటర్లకు గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది? దీని వెనుక ఉన్న ప్రధాన ముఠాలు ఎవరు? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే రీహ్యాబిటేషన్ కేంద్రాలకు తరలిస్తూనే, నగరంలో ఈ మత్తు నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. నగర ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రౌడీషీటర్లందరినీ నిశితంగా గమనిస్తున్న పోలీసులు, వారి ప్రవర్తనలో మార్పులు రావడానికి ప్రధాన కారణం మత్తు పదార్థాలని తేల్చారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 1300 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొదటి విడతలో సుమారు 250 మందికి డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేసిన 250 మందిలో ఏకంగా 190 మందికి పాజిటివ్ వచ్చినట్లు సమాచారం. అంటే సుమారు 75శాతం మంది రౌడీషీటర్లు మత్తుకు బానిసైనట్లు స్పష్టమవుతోంది. పాజిటివ్ వచ్చిన వారిలో ఎక్కువ మంది గంజాయికి అలవాటు పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com